# PAPER - II

**I.1.** ఉపవాచకంలో సంఘటనలను వరుస క్రమంలో అమర్చడం అనే ప్రశ్న ఉంది. ఉపవాచకంలోని సంఘటనలను తారుమారుగా ఇచ్చి వరుస క్రమంలో పెట్టమని అడుగుతారు. ఇది మొత్తం ఉపవాచకంలో అడగవచ్చు. ఒక కాలమ్‌కు పరిమితం చేసి అడగవచ్చు. దీనిని సమాధానాన్ని గుర్తించాలంటే మొత్తం కథ మీద మీకు అవగాహన ఉండాలి. ఇక్కడ 'నమూన' ప్రశ్నలు కొన్ని ఉన్నాయి. వీటితో పాటు మొత్తం ఉపవాచకాన్ని తరచూ చదువుతుంటే మంచి మార్కులు సాధించగలరు.

**1) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

**అ)** సత్య పరాక్రమ, శూరుడైన శ్రీరాముణ్ణి పది దినాల పాటు నా వెంట పంపమన్నాడు విశ్వామిత్రుడు.

**ఆ)** ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధులయ్యారు.

**ఇ)** చైత్ర శుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.

**ఈ)** వికృతాకారంతో విరుచుకు పడుతున్న తాటక చేతులను తన నిశిత బాణాలతో ఖండించాడు రాముడు.

**ఉ)** దశరథుడు పుత్ర కామేష్ఠి చేసినప్పుడు యజ్ఞకుండం నుంచి గొప్ప తేజస్సుతో కూడిన ఒక దివ్య పురుషుడు ఆవిర్భవించాడు.

**జవాబు :** ఉ, ఇ, అ, ఈ, ఆ. (వరుస క్రమంలో రాయాలి)

**2) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

**అ)** విశ్వామిత్రుని వెంట దనుర్ధారియై రాముడు నడుస్తుంటే లక్ష్మణుడు అనుసరిస్తున్నాడు.

**ఆ)** రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

**ఇ)** శివధనస్సును ఎక్కుపెట్టగల వాడే సీతకు తగిన భర్త అన్నారు జనకుడు.

**ఈ)** 'పుత్రకామేష్ఠి' అనే యాగాన్ని ప్రారంభించాడు.

**ఉ)** మిథిలా నగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామలక్ష్మణులు.

**జవాబు :** ఈ, ఆ, అ, ఉ, ఇ. (వరుస క్రమంలో రాయాలి)

**3) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

**అ)** శ్రీరాముణ్ణి తోడ్కొని రావలసిందిగా కైకేయి సుమంత్రుణ్ణి ఆజ్ఞాపించింది.

**ఆ)** దశరథుని వలన వరాలు పొందడానికి కోపగృహంలోకి ప్రవేశించింది కైకేయి.

**ఇ)** శ్రీరాముని మాటలు విన్న దశరథుడు శోక భారంతో స్పృహ కోల్పోయారు.

**ఈ)** సభలోని వారంతా శ్రీరామ పట్టాభిషేకాన్నే సమర్థిస్తూ హర్ష ధ్వానాలు చేశారు.

**ఉ)** భరతుడు 'అన్నా! ఈ పాదుకల మీదనే రాజ్యపాలనా భారాన్ని ఉంచుతానని' అన్నారు.

**జవాబు :** ఈ, ఆ, అ, ఇ, ఉ (వరుస క్రమంలో రాయాలి)

**4) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

**అ)** కైకేయి స్వయంగా తెచ్చి ఇచ్చిన నార చీరలను సీతా రామ లక్ష్మణులు ధరించారు.

**ఆ)** శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

**ఇ)** మహర్షి సూచన ననుసరించి యమునా నదిని దాటి చిత్రకూటం చేరుకున్నారు. సీత, రామ, లక్ష్మణులు.

**ఈ)** దశరథుడు శ్రీరామ పట్టాభిషేక వార్తను తెలపడానికి కైకేయి వద్దకు వచ్చాడు.

ఉ) దశరథుడు కైకేయితో 'రాముణ్ణి మాత్రం నాకు దూరం చేయవద్దని' బతిమాలాడు.

**జవాబు :** ఆ, ఈ, ఉ, అ, ఇ (వరుస క్రమంలో రాయాలి).

**5) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

అ) విరాధుని మాట ప్రకారం శర భంగుడు తన తపఃఫలాన్నంతా శ్రీరామునకి ధారవోసారు.

ఆ) 'శూర్పణఖ' అనే రాక్షసి శ్రీరాముడి సౌందర్యానికి ముగ్ధురాలైంది.

ఇ) శ్రీరాముని ఆజ్ఞ మేరకు పంచవటిలో పర్ణశాల నిర్మాణం చేశాడు లక్ష్మణుడు.

ఈ) అగస్త్యుడి దగ్గర సెలవు తీసుకొని పంచవటికి ప్రయాణమయ్యాడు సీతారామ లక్ష్మణులు.

ఉ) మునీశ్వరుల ఆశీస్సులు తీసుకొని సీతా రామ లక్ష్మణులు దండకారణ్యంలోకి ప్రవేశించారు.

**జవాబు :** ఉ, అ, ఈ, ఇ, ఆ (వరుస క్రమంలో రాయాలి)

**6) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

అ) సీత, రావణ్ణితో 'నన్ను అపహరించి నీ చావును నీవే కొని తెచ్చుకోకు' అని హెచ్చరించింది.

ఆ) రావణుడు మారీచుని వద్దకు వెళ్ళి, సీతాపహరణకు బంగారు లేడిగా మారి సహకరించమన్నాడు.

ఇ) అశోకవనంలో అడవుల మధ్య జింక లాగ రాక్షస స్త్రీల మధ్య సీత బిక్కు బిక్కు మంటూ కాలాన్ని గడుపుతున్నది.

ఈ) శ్రీరాముడి ఆజ్ఞతో లక్ష్మణుని కత్తి దెబ్బకు శూర్పణఖ ముక్కు చెవులు తెగిపడ్డాయి.

ఉ) సీత ఇష్టాన్ని తోసి వేయలేక ఆ మాయలేడిని చంపి అయినా సరే తేవడానికి సంసిద్ధుడయ్యాడు శ్రీరాముడు.

**జవాబు :** ఈ, ఆ, ఉ, అ, ఇ (వరుస క్రమంలో రాయాలి)

**7) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

అ) వాలి భార్య తార 'ఒకసారి ఓడిపోయి దెబ్బలు తిన్న సుగ్రీవుడు మళ్ళీ యుద్ధానికి ఆహ్వానించడం వెనుక ఏదో ఆంతర్యం ఉందని అభిప్రాయ పడింది.

ఆ) శ్రీరాముడు మందహాసాన్ని చిందిస్తూ 'సుగ్రీవా ! నీ భార్యను అపహరించిన వాలిని తప్పక వధిస్తానని' మాట ఇచ్చాడు.

ఇ) తార, అంగదుల బాధ్యతను సుగ్రీవునకు వాలి అప్ప జెప్పాడు.

ఈ) ఋష్యమూక పర్వతం నుంచి రామ లక్ష్మణులను చూశాడు సుగ్రీవుడు.

ఉ) శ్రీరాముడు వాలితో తమ్ముడి భార్యను చెరబెట్టడం వంటి అధర్మాలకు ఒడిగట్టినందు వల్ల నేను నీకు మరణ దండన విధించానన్నాడు.

**జవాబు :** ఈ, ఆ, అ, ఉ, ఇ (వరుస క్రమంలో రాయాలి)

**8) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

అ) సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రులు జారాయి.

ఆ) హనుమంతుని తోకకు నిప్పంటించి లంకంతా కలయ దిప్పమన్నాడు రావణుడు.

ఇ) ఇంద్రుని నందనవనం లాగా ఉన్న అశోక వనంలోకి వెళ్ళాలను కున్నాడు హనుమంతుడు.

ఈ) సీత ఇచ్చిన చూడామణిని శ్రీరాముడికి సమర్పించాడు హనుమంతుడు.

**ఉ)** నూరు యోజనాలు ప్రయాణించినా అణుమాత్రమైనా అలసిపోకుండా త్రికూట పర్వతం మీదున్న లంకకు చేరాడు హనుమంతుడు.

**జవాబు :** ఉ, ఇ, అ, ఆ, ఈ (వరుస క్రమంలో రాయాలి)

**9) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

**అ)** సముద్రంపై వంద యోజనాల పొడవు పదియోజనాల వెడల్పు గల సేతువును కట్టడం ఐదు రోజుల్లో పూర్తయింది.

**ఆ)** ఈ విజయ ముహూర్తమే లంకా ప్రయాణానికి తగినదని శ్రీరాముడు సుగ్రీవునితో అన్నాడు.

**ఇ)** రెండు గడియల్లో రామలక్ష్మణులున్న చోటికి నలుగురు అనుచరులతో చేరాడు విభీషణుడు.

**ఈ)** సీతతో తన విజయ వార్తను తెలపమని హనుమంతుణ్ణి ఆదేశించాడు శ్రీరాముడు.

**ఉ)** 'ఏ దేశంలోనైనా భార్య దొరకవచ్చు. బంధువులు దొరకవచ్చు. కాని లక్ష్మణుని వంటి తమ్ముడు దొరక'దని కన్నీరు కార్చాడు శ్రీరాముడు.

**జవాబు :** ఆ, ఇ, అ, ఉ, ఈ (వరుస క్రమంలో రాయాలి)

**10) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.**

**అ)** రావణ కుమారుడైన అతికాయుడు లక్ష్మణుని బ్రహ్మాస్త్రానికి బలైనాడు.

**ఆ)** శ్రీరాముడు బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణాసురుణ్ణి అంతమొందించాడు

**ఇ)** ఆంజనేయుడి చేతిలో జంబుమాలి, సుషేణుని చేతిలో విద్యున్మాలి మరణించారు.

**ఈ)** 'ఐంద్రాస్త్రము'ను ప్రయోగించి ఇంద్రజిత్తు తలను నేలరాల్చాడు లక్ష్మణుడు.

**ఉ)** శ్రీరాముని బాణధాటికి కుంభకర్ణుని తల లంకలో పడిపోయింది.

**జవాబు :** ఇ, ఉ, అ, ఈ, ఆ (వరుస క్రమంలో రాయాలి)

## I. లో 2 నందు అపరిచిత పద్యం

**I. 2.** శతక పద్యం లేదా సరళ పద్యమై వుంటుంది. ఈ పద్యం అనుసరించి బహుళైచ్ఛిక ప్రశ్నలు, లేదా ప్రశ్నలకు జవాబులు రాయుట మొదలైన విధాలుగా వుంటాయి.

**కొన్ని ముఖ్యమైనవి :**

**1) కింది పద్యం చదివి ప్రశ్నలు సరైన జవాబులు గుర్తించాలి.**

కమలములు నీటబాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమలన భంగిన్
తమ తమ నెలవులు దప్పిన
తమ మిత్రులె శత్రులగుట తథ్యము సుమతీ!

**1)** నీట బాసిన ............ ( )

అ) కమలములు ఆ) పుస్తకాలు ఇ) మిత్రులు

**2)** కమలాప్తుడు అనగా ( )

అ) చంద్రుడు ఆ) సూర్యుడు ఇ) ఇంద్రుడు

**3)** 'తమ స్థానము కోల్పోతే' అనే అర్థం వచ్చేపాదం ( )

అ) 4వ పాదం ఆ) 2వ పాదం ఇ) 3వ పాదం

**4)** మిత్రులు శత్రువులెప్పుడు అవుతారు ?

అ) తమ స్థానం తప్పినప్పుడు ఆ) తమ స్థానం తప్పనప్పుడు

ఇ) స్థానమే లేనప్పుడు

**5)** పై పద్యం ఏ శతకం లోనిది ( )

అ) సుమతీ శతకం ఆ) వేమన శతకం ఇ) దాశరథీ శతకం

**2) ఈ క్రింది పద్యం చదివి ప్రశ్నలు సరైన జవాబులు గుర్తించాలి.**

సత్యవంతుల యెడ సరసమాడగరాదు
పేద వారితోడ బెనగరాదు
కలిమి కలుగు వారి గలియనే రాదయా
విశ్వదాభిరామ వినుర వేమ!

**1)** ఎవరితో తగవు లాడరాదు?

**2)** 'కలిమి' అనగా అర్థం మేమి?

**3)** నవ్వులాటకైనా అబద్ధాలు ఎవరితో ఆడకూడదు?

**4)** ఈ పద్యానికి శీర్షికను నిర్ణయించండి?

**5)** స్నేహము ఎవరితో చేయరాదు?

**3) ఈ క్రింది పద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి?**

ఓడల బండ్లును వచ్చును
ఓడలు నా బండ్లమీఁద! నొప్పుగ వచ్చున్
ఓడలు బండ్లును వలెనే
వాతంబడుఁ గలిమిలేమి! వసుధమ సుమతీ!

**1)** రహదారిపై బండ్లమీద వచ్చేవి ఏవి?

**2)** ఈ భూమిపై ఏవి స్థిరం కావు?

**3)** నీటిలో ఓడల మీద వచ్చేవి ఏవి?

**4)** 'వసుధ' అంటే అర్థం ఏమిటి?

**5)** ఈ పద్యం ఏ శతకం లోనిది?

**4) ఈ క్రింది పద్యం చదివి ప్రశ్నలు సరైన జవాబులు గుర్తించాలి.**

అమరుఁజెవి శాస్త్రమునఁ గుండలమునఁగాదు;
వలయమున నొప్ప, దీవిచే వెలయుఁబాణి
యురుదయాధ్యుల మేను పరోపకార
కలన రాణించు; గంధంబు వలనఁ గాదు

1) సత్పురుషుల చేతికి అలంకార ప్రాయమైనది?
2) 'మేను' అర్థం ఏమి ?
3) సత్పురుషుల శరీరానికి అలంకారం కానిది ఏది?
4) 'దీవిచే వెలయుఁబాణి' ఏ పాదం నందు కలదు?
5) సత్పురుషుల చెవులు ఎలా ప్రకాశిస్తాయి?

**5) ఈ క్రింది పద్యం చదివి ప్రశ్నలు సరైన జవాబులు గుర్తించాలి.**

మిత్రుని విపత్తునందుఁగ
కళత్రమును దరిద్ర దశను భ్రాతల గుణమున్
బాత్రాది విభక్తంబున
గోత్రను గనుఁ గొనగఁవలయు గువ్వలచెన్నా!

1) మిత్రుని గుణం ఎప్పుడు కన్పిస్తుంది ( )
అ) ఆపదలు ఆ) సుఖాలు ఇ) ఆనందం

2) కళత్రం అనగా ( )
అ) కుమారుడు ఆ) భార్య ఇ) గురువు

3) దరిద్రదేవత గుమ్మంలో వున్నపుడు ఎవరి గుణం కన్పిస్తుంది. ( )
అ) 4మిత్రుడు ఆ) తమ్ముడు ఇ) భార్య

4) ఈ పద్యం ఏ శతకం లోనిది?
అ) గువ్వల చెన్న ఆ) వేమన ఇ) భాస్కరా

5) అన్నదమ్ముల గుణాలు ఎప్పుడు బయట పడ్తాయి? ( )
అ) పండుగ ఆ) పంపకాలు ఇ) కలసిమెలసి

## I. 3. లో అపరిచిత గద్యం — 5 మా॥

**3.** 8 నుండి 12 వాక్యాలు గల అపరిచితమైన గద్యం ఇవ్వడం జరుగుతుంది. ఆ గద్యం ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి జవాబులు రాయమనడం, లేదా ప్రశ్నలు తయారు చేయమనడం లేదా పట్టికను తయారు చేయండి మొదలైన విధాలుగా అడగవచ్చును. కొన్ని ఉదాహరణలు.

**1) క్రింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

వరుడు లేక పెండ్లి కుమారునికి ఇచ్చే బహుమతి వరకట్నం. అనగా పెండ్లి కూతురు తండ్రి పెండ్లి కుమారునికి ఇచ్చు కానుకను వరకట్నమని అంటారు. పూర్వకాలంలో కన్యాశుల్కమనే దురాచారం ఉండేది. ధనమిచ్చి కన్యలను కొనుక్కొని వివాహం చేసుకొనే ఆచారాన్నే కన్యాశుల్కం అని అంటారు. సమాజంలో పురుషుల సంఖ్య తక్కువగా ఉండటం కూడా వరకట్న దారుచారానికి కారణమై ఉంటుంది. ఈ వరకట్న రక్కసి కోరలకు బలవుతున్నది ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలవారే. కన్యాశుల్క దురాచారాన్ని రూపుమాపడానికి గురజాడ 'కన్యాశుల్క' మనే నాటకాన్ని రచించినట్లు వరకట్న దారాచారాన్ని రూపుమాపటానికి కాళ్ళకూరి నారాయణ 'వర విక్రయం' నాటకాన్ని రచించారు. యువకులతో బాటు వారికన్న తల్లుల మనస్తత్వాల్లో మార్పు వచ్చినప్పుడే ఈ సమస్యకు పరిపూర్ణమైన పరిష్కారం దొరుకుతుంది.

**ప్రశ్నలు :**

**1) 'కన్యాశుల్కం' అనగా నేమి?**

**జ.** ధనం మిచ్చి కన్యలను కొనుక్కొని వివాహం చేసుకోవడం.

**2) 'వధువు' అని ఎవరిని అంటారు?**

**జ.** పెళ్ళి కుమార్తెను

**3) పెండ్లి కుమారునికి ఇచ్చే బహుమతిని ఏమంటారు?**

**జ.** వరకట్నం

**4) గురజాడ రాసిన నాటకం యేది?**

**జ.** కన్యాశుల్కం

**5) 'వర విక్రయం' రచయిత ఎవరు?**

**జ.** కాళ్ళకూరి నారాయణ

**2) ఈ క్రింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

'ధర్మం' అనగానే రామాయణంలో శ్రీరామచంద్రుడు స్ఫురిస్తారు. మహాభారతంలో ధర్మరాజు గుర్తొస్తాడు. ధర్మదేవుని అంశావతారమైన యుధిష్ఠిరుడిని నాయకుడిగా చేయడం ద్వారా పంచమ వేదమైన మహాభారతాన్ని ధర్మోపదేశ ప్రధాన గ్రంథమని వ్యాసుడు సూచించాడు. ప్రత్యర్థులలో కూడా పవిత్రతను చూసే గుణగ్రహణ పారీణత్వం ఆ పాండవాగ్రజుడిది. ఆయనను ధర్మం నుంచి తప్పించడం సాక్షాత్తు దేవతలకే సాధ్యం కాలేదు. అందుకే ధర్మరాజు లాంటి కుమారుడు ఒక్కడున్నా ఆ వంశమే తరించి పోతుంది.

**ప్రశ్నలు :**

**1) మహాభారతాన్ని ధర్మోపదేశ ప్రధాన గ్రంథం మన్నవారు ఎవరు?**

**2) రామాయణంలో స్ఫురించే ధర్మదేవుడు ఎవరు?**

**3) 'పంచమ వేదం' అని దేనిని అంటారు?**

**4) మహాభారతంలో గల ధర్మ నాయకుడు ఎవరు?**

**5) ఈ పేరాకు ఒక శీర్షికను నిర్ణయించండి?**

**3) ఈ క్రింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

బయల్లో ఆడే ఆట బయలాట. ఇది అచ్చమయిన నాటకం. బయలాటలలో పౌరాణిక గాథలే అధికం. వీర, రౌద్ర, భయానిక రసాలు వీటిలో చోటు చేసుకొని ఉంటాయి. బయలాట సాధారణముగా రాత్రి పది గంటల సమయంలో ఆరంభమై మరుసటి రోజు తెల్లవారు జామున 5, 6 గంటలకు సమాప్త మవుతుంది. బయలాటకు మూలం 'బొమ్మలాట' అనే అభిప్రాయం ఉంది. రాయలసీమలో బయలాటల ప్రదర్శనలధికం. బయలాటల్నే కొన్ని ప్రాంతాల్లో యక్షగానాలంటారు. కాని బయలాట యక్షగానం కంటే ప్రాచీనమైంది. ప్రదర్శింపబడే బయలాటల్లో కనకతార, లవకుశ, వాలి-సుగ్రీవుల కథ, వీరాభిమన్యు, ద్రౌపదీ వస్త్రాపహరణం మొదలైనవి చెప్పుకోతగ్గవి.

**ప్రశ్నలు :**

**1) యక్షగానం కన్నా ప్రాచీనమైది ఏది?**

**2) బయలాటల్లో చెప్పుకో దగిన కథలు ఏవి?**

**3) బయలాటకు మూలం ఏది?**

**4) ఏ ప్రాంతంలో బయలాట ప్రదర్శితం అధికం?**

**5) ఈ పేరు దేనికి సంబంధించినది ?**

**4) ఈ క్రింది పేరాను చదివి, ఐదు ప్రశ్నలు తయారుచేయండి ?**

జీవావరణం మీద పర్యావరణం మీద మనుషులు ఇంత కక్ష కట్టారెందుకో? ఇలా ఉన్న చెట్లన్నింటినీ నరికేసుకుంటూ పోతే చివరికి మనిషికి మిగిలేదేమిటి? అయినా ఇప్పటికే అనుభవిస్తున్నారు గదా! గ్రీన్ హౌస్ ఎఫెక్టునీ – – – ఆమ్ల దర్పాలనీ – – – ఆధునిక కాలుష్య కారక సమస్యలన్నింటినీ చెట్లు నరికి వేతే కారణమని ఈ మానవ మేథావులే తేల్చి చెబుతారు. మళ్ళీ ఉన్న చెట్లన్నిటినీ నరికి భవనాలూ, నగరాలూ నిర్మిస్తారు. వాళ్ళ అభివృద్ధి ఎటుపోతుందో వాళ్ళకే అర్థం కావడం లేదు.

ప్రశ్నలు :

**1) కాలుష్యానికి కారణం ఏమిటి?**

**2) మానవులు చెప్పేదే చేస్తున్నారు?**

**3) మానవుల అభివృద్ధి జీవావరణానికి మేలు చేస్తోందా?**

**4) చెట్లు లేకపోతే ఏమౌతుంది?**

**5) పై పేరా దేనిని బోధిస్తోంది?**

**5) ఈ క్రింది పేరాను చదివి, ఐదు ప్రశ్నలు తయారుచేయండి ?**

వాస్తు, శిల్ప, సంగీత, నీత్య, నాట్యకళలు కూడా విజయనగర రాజుల పోషణలో వికాసం చెందాయి. అన్నమయ్య, క్షేత్రయ్య వంటి సంగీత సంకీర్తనాచార్యులు ఈ యుగం వారే. 'కూచిపూడి' కళ వీరనర్సింహ రాయల కాలంలో వర్ధిల్లింది. కాంచీపురం, లేపాక్షి, అహోబిలం, కాళహస్తి, తిరుపతి, హంపి, పెనుకొండ ఎత్తైన గోపురాలతో, శిలా ప్రాకారాలతో, మండపాలతో వీరు అనేక ఆలయాలు కట్టించారు. హంపిలోని విఠలస్వామి ఆలయం నాటి శిల్పుల పనికి మచ్చుతునక.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**1.అ)** ఈ అంశంమీద అ, ఆ ఇ అనే విభాగాలుగా ఇచ్చి లఘు, వ్యాసరూప ప్రశ్నలనిచ్చి సమాధానం వ్రాయమని ఇవ్వడం జరుగుతుంది. వీటిలో ముఖ్యంగా రామాయణంలోని పాత్రల స్వభావాల మీద, ఆ స్థానంలో నువ్వు ఉంటే ఏమి చేస్తావు, దానిని బట్టి మీరేమి గ్రహించారు, అనే విధంగా ప్రశ్నలు రావడానికి అవకాశం ఉంది. పాత్రల యొక్క ప్రాధాన్యాన్ని బట్టి ఈ క్రింది వాటిని ఇవ్వవచ్చు.

**పాత్రల స్వభావాలు : ప్రశ్నల సంఖ్య 4, 5 లఘు ప్రశ్నలు**

**రాముడు :** దశరథ మహారాజుకు కౌసల్యకు జన్మించిన వాడు శ్రీరాముడు. మారీచుడు చెప్పినట్లుగా ధర్మం మూర్తీభవించిన పుణ్యమూర్తి, ధర్మమూర్తి తండ్రి మాటను జవదాటనివాడు, ఏకపత్నీవ్రతుడు ఈ విధంగా సకల గుణాభిరాముడు. మనకు సర్వదా ఆదర్శప్రాయుడు.

**సీత :** జనక మహారాజు కుమార్తె స్త్రీ జాతిలో రత్నం వంటిది. భర్త మాట జవదాటనిది. రావణుని మాటలకు, చేష్టలకు భయపడని ధృడచిత్తురాలు. హనుమంతుడు సీతమ్మను రాముని వద్దకు "నిన్ను చేరుస్తాను రా తల్లి" అన్నప్పుడు కూడా శ్రీరాముడు రావణుని ఓడించి నన్ను గైకొనును. అని చెప్పిన ధైర్యవంతురాలు.

**హనుమంతుడు :** అంజనాదేవికి, వాయుదేవునికి వర ప్రసాదం వల్ల జన్మించినవాడు. మహాబలశాలి. సుగ్రీవుని మంత్రిగా ఉన్నవాడు. శ్రీరామునికి నమ్మిన బంటు. కిష్కంధలో ఉన్న సీతమ్మ జాడను రామునికి తెలియజేసినవాడు.

**సుగ్రీవుడు :** సుగ్రీవుడు వానరరాజు వాలికి తమ్ముడు వాలి మరణించాడు, అని భ్రమపడి కిష్కింధకు రాజుగా ఉండేవాడు. రామునికి సుగ్రీవునికి మధ్య హనుమ మైత్రి బంధం కూర్చాడు. సీతమ్మను వెతికించడానికి రావణునితో యుద్ధం చేయడానికి రామునికి సహాయం చేసినవాడు.

**విశ్వామిత్రుడు :** గాధి కుమారుడు, ఇతను రాజర్షి. యాగ రక్షణార్ధం రామలక్ష్మణులను తన వెంట తీసుకు వెళ్ళి దివ్యమైన అస్త్రాలను, బల – అతి బల విద్యలను రామలక్ష్మణులకు ప్రసాదించాడు.

**మారీచుడు :** తాటకా, సునందులకు జన్మించినవాడు. మాయ లేడిగా మారి రావణుడు సీతను అపహరించుటలో సహాయపడినవాడు. విశ్వామిత్రుని యాగాన్ని ఆటంకపరిచి రాముని యొక్క బాణం ధాటికి మూర్ఛపడినవాడు మొదట చెడ్డవాడిగా ఉన్నా పిదప మంచివాడిగా మారినవాడు.

**విభీషణుడు :** ఇతను రావణుని తమ్ముడు. సీతమ్మను రావణుడు తీసుకువచ్చినప్పుడు. పర స్త్రీలను చెరబట్టడం నీకు క్షేమం కాదు అని రావణునికి హితబోధ చేసి రావణుని ఆగ్రహానికి గురియైన వాడు. శ్రీరాముని వద్దకు వచ్చి శరణు జొచ్చినవాడు. రావణుని అనంతరం లంకకు రాజుగా పరిపాలన చేసినవాడు.

**ఇంద్రజిత్తు :** రావణాసురుని యొక్క కుమారుడు అదృశ్య బాణ ప్రయోగ విద్యలో ఆరి తేరినవాడు. ఇంద్రుని ఓడించడం వల్ల ఇంద్రజిత్తు అని పేరు వచ్చింది. యుద్ధంలో లక్ష్మణుడు ఐంద్రాస్త్రంలో ఇంద్రజిత్తుని నేలరాల్చాడు.

**గుహుడు :** శృంగిభేరపుర పట్టణరాజు, అరణ్యవాస సమయంలో శ్రీరాముల వారిని గంగానది దాటించిన వాడు శ్రీరాముడి జాడను సుమంతుడి ద్వారా భరతునకు తెలియజేసినవాడు.

**శూర్పణఖ :** ఈమె ఒక రాక్షస స్త్రీ రావణుని సోదరి రాముని వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేసినప్పుడు లక్ష్మణుడు. ఈమె ముక్కు, చెవులు కోసి కురూపిగా చేశాడు. రావణుడు సీతను అపహరించవలసిందిగా ప్రేరణ చేసినది.

**కైకేయి :** దశరథుని ముగ్గురు భార్యల్లో ఒకతి. బాల్యంలో శ్రీరాముడు ఈమె దగ్గరే ఎక్కువగా పెరిగాడు. శ్రీరాముడంటే ఈమెకు పంచప్రాణాలు. శ్రీరాముడి పట్టాభిషేక వార్తను చెప్పగానే మొదట ఆమె మంధరకు విలువైన బహుమతినిస్తుంది. కానీ మంధర చెప్పేదు మాటలు విని మనసు మార్చుకుంటుంది. శ్రీరాముణ్ని అరణ్యాలకు పంపమని, భరతునికి పట్టాభిషేకం జరగాలని కోరుకుంటుంది. విధి విలాసం ప్రకారం కైకేయి మనకు అలా మారిందే గాని సహజంగా ఆమె సచ్ఛీలం కలిగినదే.

**మంధర :** మంధర కైకేయి దాసి. శ్రీరాముడి పట్టాభిషేక వార్త విని కైకేయి సంతోషిస్తుంటే ఆమె మనసు మార్చి అల్లకల్లోలం సృష్టించింది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటే – భరతుడు రాజైతేనే మంచిదని దుర్బోధ చేసింది. రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుందని, నీవుకూడా దాసీ జనంలో ఒకదానివవుతావని హెచ్చరించింది. పరోక్షంగా రావణ సంహారానికి తోడ్పడింది మంధర.

**1I.ఆ) మీరేమి గ్రహించారు. అనే విధంగా ప్రశ్నలు వచ్చినప్పుడు ...........**

రామాయణం విద్యార్థులకు విస్తృత పఠనం కోసం పెట్టడం జరిగింది. దీనికి కారణం రామాయణం ఒక ఆదర్శ పురుషుని జీవిత చరిత్ర. దీని ద్వారా విద్యార్థినీ, విద్యార్థులలో సత్ప్రవర్తనను తీసుకొని రావాలి అనే ఉద్దేశం వివిధ పాత్రలను చదవడం వల్ల విద్యార్థి ఏమి గ్రహించాడు అనే విషయాన్ని గుర్తించడం కోసం ఇటువంటి ప్రశ్నలు వేస్తారు.

**1) "నీ చేతిలో చావడం కన్నా శ్రీరాముడి చేతిలో చావడమే నయం" అన్న మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు.**

**జ.** రావణుడు చెడ్డ స్వభావం గలవాడు. సీతను అపహరించుటచే మారీచుడిని భయానికి గురిచేసి తనకు సహాయం చేయకుంటే "నీకు మరణం తప్పదు" – అన్నాడు రావణుడు. చెడ్డవాడైన రావణుని చేతిలో చావడం కంటే సకల గుణశోభితుడు అయిన రాముడి చేతిలో చావడం మేలు అని "సరే" అన్నాడు. మారీచుని మాటలను బట్టి చెడ్డవాడితో స్నేహం కంటే మంచివాడి చేతిలో మరణమే మేలు అని గ్రహించాను. మారీచుడు ముందుగా చెడ్డవాడు. సీతను చెరబట్టవద్దు అని చెప్పాడు.

**2) అరణ్యవాసానికి బయలు దేరుతున్న రాముడితో "అన్నా నీ వెంట నేను" అన్న లక్ష్మణుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?**

**జ.** లక్ష్మణుడు సుమిత్రాదేవి కుమారుడు. అయినా కూడా రాముని పట్ల సోదర ప్రేమ అమోదం. అన్నను విడిచి ఉండలేక లక్ష్మణుడు రాముని వెంట నడిచాడు. భార్యను, తల్లిని విడిచి అన్నను, వదినను సేవించడానికి వనవాసానికి రాముని వెంట నడిచాడు. తుది వరకు రాముని మాటకు ఎదురు చెప్పలేదు. సోదర భక్తికి నిలువెత్తు సాక్ష్యం లక్ష్మణుడు అని నేను గ్రహించాను.

**3) "అమ్మా నువ్వు చెప్పినట్లే చేస్తా" అని కైకేయితో రాముడు పలికిన సన్నివేశం బట్టి మీరేమి గ్రహించారు.**

**జ.** రాముడు పితృవాక్య పరిపాలకుడు. తెల్లవారితే రాజ్యపట్టాభిషేకము అని తెలిసి "వనవాసానికి వెళ్ళు" అన్న కైక మాటలకు ఎటువంటి బాధను కోపాన్ని ముఖం మీద చూపించకుండా సంతోషంతో మీ మాటను తండ్రి గారి ఆజ్ఞగా స్వీకరిస్తాను" అన్న మహనీయుడు రాముడు. దీనిని బట్టి మనం కూడా తల్లిదండ్రుల మాటను ఎటువంటి పరిస్థితుల్లో కూడా వినయంగా స్వీకరించాలి. ఎదురు చెప్పరాదు. తల్లిదండ్రులు మనకు దైవంతో సమానం అని గ్రహించాను.

**1I.2. ఆ) వ్యాసరూప సమాధానాల క్రింద రెండు ప్రశ్నలు ఇచ్చి రెండింటిలో ఏదో ఒకటి రాయమని అడుగుతాడు.**

**ఉదా :**

**1) భారతీయ జీవన విధానానికి రామయణం మార్గదర్శక మని నీవు ఎలా చెప్పగలవు?**

మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం దశరథుని పుత్ర ప్రేమ, రాముని పితృవాక్య పరిపాలన, లక్ష్మణుని సోదర ప్రేమ, సీతారాముల అనుబంధం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం. ఇటువంటి సన్నివేశాలను రామాయణంలో మనం చూస్తాం. పై సన్నివేశాలను వివరించి రాస్తే సరిపోతుంది.

**2) రామలక్ష్మణుల సోదర ప్రేమ ఆధారంగా నీవు గ్రహించిన అంశాలు ఏమిటి ?**

**జ.** రామ లక్ష్మణుల తండ్రి ఒక్కడే అయినా తల్లులు వేరు అయినప్పటికి ఒకే తల్లి పిల్లల మాదిరిగా అంతకంటే ఎక్కువ అవ్యాజ్యమైన ప్రేమకు ప్రతిరూపం వారిద్దరూ.

→ వనవాసానికి బార్యను, తల్లిని వదిలి అన్న వెంట వచ్చే వృతాంతం వివరించాలి.

→ సీతజాడ కనపడకపోతే రాముడు లోకాలను ధ్వంసం చేస్తాను అన్న సమయంలో అన్నను సంయమనం పాటించమని చెప్పే సన్నివేశం వివరించాలి. రామునికి దిశా నిర్దేశం చేశాడు లక్ష్మణుడు)

→ యుద్ధ సమయంలో లక్ష్మణుడు కోపం ప్రదర్శించినప్పుడు రాముడు వారించాడు. ఇంద్రజిత్తు బాణం దాటికి లక్ష్మణుడు మూర్ఛ పోయినప్పుడు రాముడు తల్లడిల్లాడు.

→ సోదర ప్రేమకు వారికి వారే సాటి.

→ తుది వరకు సీతారాముల సేవలో లక్ష్మణుడు తరించాడు.

పై విషయాల ఆధారంగా సోదరులంటే వీరిలా ఉండాలి. అన్న విషయాలను విశదపరచాలి.

**3) "సీత ఆదర్శనారి" వివరించండి ?**

**జ.** → రాముని వెంట 14 సం॥ వనవాసం విషయం.

→ అత్తవారింట అనుకూలవతిగా ప్రవర్తించడం.

→ రావణుని చెరలో పదినెలలు ఉన్నా భర్తనే తలుచుకుంటూ ఉన్న విషయం.

→ రావణుని మాటలకు భయపడని దృఢ చిత్తురాలు.

→ హనుమ శ్రీరాముని వద్దకు చేరుస్తానని చెప్పినా భర్త పరాక్రమానికి మచ్చ వస్తుందని చెప్పిన ధీరురాలు

→ పై విషయాలను అన్నింటిని సంక్షిప్తంగా వివరించాలి.

**"రామో విగ్రహవాక్ ధర్మ" వివరించండి ?**

పై మాటలను మారీచుడి చేత పలికించాడు వాల్మీకి మహర్షి అంటే రాముడు అనేవాడు ధర్మానికి ప్రతిరూపం ధర్మమే రాముడు రాముడే ధర్మం అనేలా రాముని ప్రవర్తన ఉంది.

| | |
|---|---|
| → పితృవాక్యపాలన | → వనవాస వృత్తాంతం, యజ్ఞానికి రక్షణగా వెళ్ళడం. |
| → సోదర ప్రేమ | → భరతుని పట్టాభిషేక విషయం. |
| → ఏకపత్నీవ్రతుడు | → సీతను తప్ప అన్యులను భార్యగా స్వీకరించకపోవడం. |
| → శరణాగతి రక్షణ | → విభీషణుడు, సుగ్రీవులను రక్షించడం. |
| → పరాక్రమవంతుడు | → రావణ కుంభకర్ణ వధ |
| → భక్త వరదుడు | → శబరికి, హనుమంతునికి అండగా నిలబడడం |

పై సన్నివేశాలను సంక్షిప్తంగా వివరించాలి.

**II.3. ఆ) ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**(అ, ఆ, ఇ)** మూడు ప్రశ్నలు ఇచ్చి రెండిటికి సమాధానం రాయమని అడుగుతాడు. వీటిలో ముఖ్యంగా విద్యార్థి యొక్క స్వీయ వ్యక్తీకరణం అవకాశం కల్పించేలా ప్రశ్నలు ఉంటాయి.

**ఉదా :**

**కరపత్రం ప్రశ్నావళి లేఖలు, కథలు వంటి వాటిని అడగడానికి అవకాశం ఉంది.**

**ఉదా :**

**1) వందేమాతరానికి వందేళ్ళు పూర్తయిన సందర్భాన్ని గుర్తు చేస్తూ ఒక కరపత్రం తయారు చేయండి?**

## కరపత్రం

మిత్రులారా!

1905లో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి బలి అయిన మరో ఘాతుకానికి తెరతీసిన సమయం. ఆ సందర్భంలో తెల్లదొరలను నిలువరించడంలో ముందున్న వంగదేశాన్ని రెండుగా విభజించి వారిని ఆందోళనకు గురి చేయాలని విభజించు, పాలించు అనే సూత్రాన్ని ఉపయోగిస్తూ లార్డ్‌కర్జన్ బెంగాల్‌లోని ముస్లీం జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాన్ని తూర్పు బెంగాల్‌గాను, మిగిలిన భాగాన్ని పశ్చిమ బెంగాల్ గాను చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తూర్పు పశ్చిమ బెంగాల్‌ను ఏకం చేయడం కోసం చేసిన ఉద్యమంలో బకించంద్రుని ఆనంద్ మఠ్‌లోని వందేమాతర గేయం యావత్ భారత దేశాన్ని ఉగ్రూత లూగించింది. ఇదే "వందే మాతర" ఉద్యమంగా పరిణమించింది. బెంగాల్ విభజనకు నిరసనగా భారతదేశమంతటా, నిరసనలు ఉద్యమాలు మిన్నుముట్టాయి. దీనితో భారతదేశమంతటా అశాంతి మొదలై ((బ్రిటిష్ పీఠం కదిలిపోయి 1911లో ((బ్రిటీష్ ప్రభుత్వం బెంగాల్ ఏకీకరణకు పచ్చ జెండా ఊపింది. ఈ విధంగా వందేమాతర ఉద్యమం స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ భూమిక పోషించింది.

ఏ దేశంలో అయినా ఏ రాష్ట్రంలో అయినా కులాల ప్రాతిపదికన మతాల ప్రాతిపదికన మనుషుల మధ్య చిచ్చుపెట్టే స్వార్థ రాజకీయాలకు ఇది ఒక గుణపాఠం కావాలి. మనమందరం స్నేహ, సోదర భావంతో కలిసి మెలిసి శాంతి యుతంగా జీవిద్దాం.

// వందేమాతరం //

యువజన మిత్ర మండలి,
నంద్యాల,
కర్నూలు.

## అభినందన పత్రం

మీ పాఠశాలలో చదువుతున్న రమేష్ అనే విద్యార్థి 10వ తరగతి పరీక్షల ఫలితాలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో వచ్చి జిల్లా సర్వోన్నతాధికారి గారితో సత్కారం పొందారు. ఈ స ందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పరచుకొనిన అభినందన సభ కోసం ఒక అభినందన పత్రం తయారు చేయండి ?

ప్రియ మిత్రమా!

రమేష్ నీవు పదవ తరగతి పరీక్షల ఫలితాలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి మన గురువులకు, పాఠశాలలకు, గ్రామానికి మంచి పేరు సంపాదించి పెట్టావు. గురువుల కృషికి ఫలితం నీ రూపంలో వచ్చింది.

**ధైర్యానికి ప్రతీక :** పరీక్షల ముందు రోజు కూడా నీవు తీవ్రమైన అనారోగ్యానికి గురియైనప్పటికీ ధైర్యంగా పరీక్షలకు హాజరై మంచి ఫలితాన్ని సాధించావు.

**పేదరికాన్ని జయించావు :** నిరు పేద కుటుంబంలో జన్మించినా చదువుకు పేదరికం అడ్డురాదని నిరూపించావు. మీ అమ్మా నాన్నలు కూలికి వెళ్తూ నిన్ను చదివిస్తే వారి కష్టానికి ప్రతిఫలం చూపావు. ప్రతిభకు పేదరికం అడ్డురాదని నిరూపించావు.

**మార్గదర్శి :** చదువే కాకుండా నీ మంచి నడవడిక మాకు ప్రేరణగా నిలుస్తుంది. నీ విజయం మమ్మల్ని ఎంతగానో ప్రేరేపించింది.

ఇటువంటి విజయాలు నీ జీవితంలో మరిన్ని రావాలని ఆశిస్తూ అభినందిస్తూ

నీ మిత్ర బృందం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
సంతజూటూరు.

---

**మీకు నచ్చిన కథను మీ సొంత మాటల్లో రాయండి?**

ఇటీవల నేను అనంతామాత్యుని భోజరాజీయం అనే పుస్తకం చదివాను. ఆ పుస్తకంలో ఒక కథ నన్నెంతో ఆకర్షించింది.

అనగనగా ఒక అడవిలో ఒక పులి ఉండేది. దానికి ఒక రోజు చాలా ఆకలివేసింది. అప్పుడు ఆ దారిలో ఒక ఆవు కనబడింది. ఆకలితో ఉన్న పులి ఆవును సమీపించి ఈ రోజు నా ఆహారం నీవే అన్నది. అప్పుడు ఆ ఆవు ప్రాధేయపడుతూ ఓ పులి రాజా నేను నీకు ఆహారం అవుతాను కానీ నాది ఒక చిన్న మనవి. మా ఇంటి దగ్గర నాకు పాలు త్రాగే లేగదూడ ఉన్నది. దాని ఆకలి తీర్చి నీకు నేను ఆహారం అవడానికి నేను సిద్ధం అన్నది గోవు. పులి ఆవు మాటలను నమ్మలేదు. ఆవు అనేక శపథాలు చేసింది. పులి సరే అన్నది.

గోవు సంతోషంతో పరుగెడుతూ బిడ్డ దగ్గరకు చేరి, బిడ్డకు పాలు ఇచ్చి అనేక బుద్ధులు చెప్పి చివరికి పులి దగ్గరకు వచ్చి చేరింది. ఓ పులి రాజా ! నీకు ఆహారం కావడానికి నేను సిద్ధం అన్నది. ఆ మాటలకు పులి ఆశ్చర్యపడింది.

ఆడిన మాట కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయని ఆ ధేనువును చూసి పులి ఆశ్చర్య పడింది. సత్యాన్ని నమ్మి ఆడిన మాట కోసం ప్రాణాలను లెక్క చేయని నిన్ను ఆహారంగా స్వీకరిస్తే నాకు పాపం వస్తుంది. నీవు వెళ్ళు ఇంట్లో నీ బిడ్డతో సంతోషంగా జీవితాన్ని గడుపు నాకు ఆహారం కావాలంటే అడవిలో చాలా జంతువులు దొరకుతాయి అన్నది. ఆ మాటతో దేవతలు ప్రత్యక్షమై ఆ రెండింటిని ఆశీర్వదించారు.

"సత్యమేవ జయతే"

---

**నీటిని దుర్వినియోగం చేయకుండా తీసుకోవడంలో జాగ్రత్త, నీటి ఆవశ్యకతను తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి?**

కర్నూలు
16-11-2014

ప్రియమైన రాజుకు

నేను క్షేమం నీవు క్షేమంగా ఉన్నావని తలుస్తున్నాను. నిన్న మా పాఠశాలలో "నీరు ప్రాధాన్యత" అనే అంశంపై ఉపాధ్యాయులు చర్చా వేదికను ఏర్పాటు చేశారు.

నీరు సర్వమానవాళికి ప్రాణాధారం నీటిని ఎట్టి పరిస్థితుల్లో కూడా వృధా చేయరాదు. నీటివల్ల మనం అనేక రకాలైన పంటలను పండించుకోవడమే కాక మన దాహార్తిని తీర్చుకుంటున్నాము. జల విద్యుత్తును కూడా తయారు చేసుకుంటున్నాము. నీరు మనకు ప్రకృతి ప్రసాదించిన వరం కాబట్టి నీటిని వృధా చేయరాదు. అని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు.

నీవు కూడా నీటి యొక్క ప్రాధాన్యతను మీ మిత్రులందరికి తెలియజేసి నీటి వృధాని అరికట్టడంలో నీ వంతు సహాయం చేయి. పై విషయాన్ని ఆచరిస్తావని ఆశిస్తూ నీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

ఇట్లు
నీ మిత్రుడు
మనోజ్

చిరునామా :
రాజు
S/o. కుమార్, ఇంటి నెంబరు. 11/71,
కృష్ణానగర్,
నంద్యాల.

## ప్రశ్నావళి

**గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి గారు మీ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడానికి వస్తున్నారు. వారిని ఇంటర్వ్యూ చేయడానికి నీకు అవకాశం వస్తే నీవెలా చేస్తావో ఊహించి ఒక ప్రశ్నావళిని రూపొందించి వ్రాయి ?**

**మనోజ్** : గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి గారికి మా పాఠశాల తరపున సాదర స్వాగతం పలుకుతున్నాము సార్! నమస్కారాలు!

**మంత్రిగారు :** నమస్కారాలు బాబు.

**మనోజ్** : మీరు మా పాఠశాలకు వచ్చినందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. మీ కుటుంబ నేపథ్యం గురించి చెబుతారా సార్ .?

**మంత్రిగారు :** మాది వ్యవసాయ కుటుంబం మానాన్న రైతు మాకు ఇరవై ఎకరాల పొలం ఉంది. నేను చదువుకునే రోజుల్లో కూడా పొలం పనులు చేస్తూ ఎమ్.ఎ. రాజనీతి శాస్త్రం చదువుకున్నాను ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను.

**మనోజ్** : మీ అలవాట్లు ఏమిటి సార్?

**మంత్రిగారు :** నాకు పుస్తక పఠనం అంటే చాలా ఇష్టం ఖాళీ సమయంలో పుస్తక పఠనానికి సమయం కేటాయిస్తాను. చదరంగం ఆడడం అంటే ఇష్టం.

**మనోజ్** : విద్యామంత్రిగా మీ ముందున్న లక్ష్యాలు ఏమిటి సార్ ?

**మంత్రిగారు :** రాష్ట్రంలో ప్రతి ఒక్క పిల్లవాడు చదువుకునేలా చేయడం మరియు పాఠశాలకు మౌళిక సదుపాయాలు కల్పించడం, ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత శాతాన్ని పెంచడం నా ముందున్న లక్ష్యాలు.

**మనోజ్** : మా పాఠశాలలో సరైన గ్రంథాలయము విజ్ఞాన శాస్త్ర పరిశోధనాశాల లేవు. మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. మీరు దయవుంచి మా పాఠశాలకు ఆ వసతులు కల్పించబడింది ?

**మంత్రిగారు :** మీకు వారం రోజుల్లోగా గ్రంథాలయం, పరిశోధనా శాలలు ఏర్పాటు చేయమని అధికారులను ఆదేశిస్తున్నాను.

**మనోజ్** : మీరు తక్షణమే స్పందించినందుకు దన్యవాదాలు సార్. మా పాఠశాలకు వచ్చి మీ అమూల్యమైన సమయాన్ని మా కోసం కేటాయించినందుకు మరొక్కమారు ధన్యవాదాలు సార్.

## వ్యాసం

**భారతదేశ మంతటా వినిపిస్తున్న "స్వచ్ఛభారత్" కార్యక్రమం గురించి ఒక వ్యాసం రాయండి.**

**పరిచయం :** ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో బ్రతకడానికి పరిశుభ్రమైన కాలుష్య రహితమైన పచ్చని వాతావరణం అవసరం. ప్రపంచం అంతా నేడు పరిశుభ్రతకు పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. భారత ప్రభుత్వం కూడా మహాత్ముడిని స్మరిస్తూ స్వచ్ఛభారత్ ఉద్యమానికి నడుం బిగించింది.

**విషయ విశ్లేషణ :** మన చుట్టూ ఉన్న పరిసరాలలోకి మనం వదిలిన వ్యర్థ పదార్థాలు సహజమైన వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. పలు రకాల కాలుష్యాలుగా మారి మానవులకు అనేక రకాలైన వ్యాధులను తీసుకువస్తున్నాయి. ఈ విధంగా ప్రాణికోటి మనుగడకు ముప్పుగా పరిణమిస్తుంది, మన చర్య. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రం కూడా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రతను ఒక మహా ఉద్యమంగా తీర్చిదిద్దింది. రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ ఉద్యమంలో విద్యార్థులు ఉద్యోగులు చురుగ్గా పాల్పంచుకున్నారు. ఈ ఉద్యమంలో భాగంగా గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేశారు.

**ముగింపు :** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మనమందరం కూడా క్రియా శీలకంగా పాల్గొని వ్యక్తిగత శ్రద్ధతోటి మన ఇంట్లో ఎలా పరిశుభ్రత పాటిస్తామో .... అదే విధంగా మన చుట్టు ప్రక్కల పరిసరాలను కూడా స్వచ్ఛందంగా శుభ్రపరుచుకొని మహాత్ముని ఆశయాలను మన ఆచరణలో నిజం చేద్దాం.

## సంభాషణ

**సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సంభాషణ రాయండి.**

రమ, సుజాత అనే స్నేహితులు మాట్లాడు కుంటున్నారు.

**రమ** : సుజాతా ! ఏమి చేస్తున్నావు? కాలేజికి టైమ్ అయింది టీ.వీ అంత ఏకాగ్రతగా చూస్తున్నావే ఇంతకు ఏం చూస్తున్నావు ?

**సుజాత** : ఏమీ లేదు బెంగుళూరులో ఒక మహిళపై పాశవికంగా గొంతు కోసి ఆమె నగలను ఎత్తుకెళ్ళిన సంఘటనను చూపిస్తుంటే చూస్తున్నాను.

**రమ** : ఇది మామూలు సంఘటనగా మారిపోయింది. దేశంలో రోజూ ఏదో ఒక మూల ఏదో ఒక రకంగా స్త్రీలు అత్యాచారాలకు, హత్యలకు యాసిడ్ దాడులకు బలైపోతున్నారు.

**సుజాత** : ఈ అరాచకాలను ఆపలేమా; ఈ సమాజంలో మార్పు తేలేమా?

**రమ** : మగవాళ్ళు మృగాలుగా ఆలోచించేంత కాలం ఈ సభ్య సమాజంలో ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి.

**సుజాత** : ప్రభుత్వాలు ఏమీ చేయలేవా?

**రమ** : ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు రూపొందిచాయి. కానీ వాటి అమలుకు సరియైన శ్రద్ధ చూపడం లేదు. చట్టంలోని లోపాలను కొందరు ఆసరాగా చేసుకుంటున్నారు. పురుషుల ఆలోచనా విధానంలో మార్పు రావాలి. ప్రభుత్వం దోషుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.

**సుజాత** : ప్రభుత్వాలు చేయని పని మనము అందరం కలిసి ఏకతాటిపై నిలబడి ప్రభుత్వం మెడలు వంచుదాం.

**రమ** : పద పద కాలేజికి టైమ్ అయింది 15 నిమిషాలే ఉంది.

**సుజాత** : నేను సిద్ధం పద మరీ

## భాషాంశములు – II

**పేపరు – పార్టు బి** **– 15 మార్కులు**

**III. భాషాంశములలో మొట్టమొదటి ప్రశ్న మరియు రెండవ ప్రశ్న.** – 2 మార్కులు

**(1, 2). ఆధునిక భాషలో పరివర్తనం చేయుట.**

(కాలాన్ని బట్టి ప్రాంతాన్ని బట్టి, సందర్భమును బట్టి భాషలో మార్పు జరుగుతుంది. భాషను ఉపయోగించే విధానం మారుతుంది). ఉదా :

**ప్రాచీన శైలి** : ఆ పరివ్రాజకుడు చెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని.

**శిష్ట వ్యవహార శైలి:** ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను.

**మాండలిక శైలి** : ఆ సన్యాసి చెప్పిందియిని శానా దుక్కమొందిది. ఆధునిక శైలిలోకి, మాండలిక శైలిలోనికి మార్పులు చేయునపుడు "ము" వర్ణములు, బిందు పూర్వక బు వర్గాలు (ంబు), "య" డాగమములు, క్రియా రూపములు మారును.

**1) వివేక హీనుడైన ప్రభువును సేవించుట కంటె వనవాస ముత్తమము.**

**(లేదా)**

**తెలివి తక్కువ రాజును సేవించుట కంటె వనవాసం ఉత్తమం.** (ఆధునిక)

**2) ఎలుక ప్రతి దినము చిలుక కొయ్యపైకి ఎగిరి పాత్రమునందున్న యన్నము భక్షించి పోవుచున్నది.**

**జ.** ఎలుక ప్రతి దినము చిలుక కొయ్యపైకి ఎగిరి పాత్రలో వున్న అన్నం భక్షించి పోతుంది. (ఆధునిక)

**3) బుద్ధి హీనత వలన సమస్త కార్యములు నిదాఘ నదీ పూరములట్లు వినాశము పొందును.**

**జ.** బుద్ధి తక్కువ వల్ల కార్యాలన్ని వేసవి కాలపు నదిలో నీళ్ళలో నశిస్తాయి.

**4) ధనమును చూసిన క్షణముననే లాతివాడగును.**

**జ.** డబ్బు పోగానే మనిషి పరాయి వాడవుతాడు. (ఆధునిక)

**5) పరధనాప హరణము కంటె దిరియుట మంచిది.**

**జ.** ఇతరుల ధనము (డబ్బు) దొంగతనము చేయుట కంటె ముష్టి ఎత్తుకొనుట మంచిది (ఆధునిక)

**6) అనృత మాడుట కంటె మౌనము మేలు.**

**జ.** అబద్ధం చెప్పుట కంటె మాట్లాడకుండా ఉండడం మంచిది

**7) సత్సంగతి కంటె లోకమందు మేలేదియు లేదు.**

**జ.** మంచి వారితో స్నేహము చేయుట కంటే లోకంలో మరేది లేదు.

**8) జీవనము బుద్బుద ప్రాయము.**

**జ.** జీవితము నీటి బుడగ లాంటిది.

**9) అందు జూడాకర్ణుడను పరివ్రాజకుడు గలడు.**

**జ.** ఆ నగరమందు చూడాకర్ణుడు అను సన్యాసి (పరివ్రాజకుడు) కలదు.

**10) తడవుల బట్టి ఈ యెలుక విడువక వాసన్ చేయుచున్నది.**

జ. చాలా కాలం నుండి ఈ ఎలుక విడిచి పెట్టక నివాసము చేస్తుంది.

**11) అర్థ పరిహీనునకు నిరంతరము ఖేదము సంభవించును.**

జ. ధనము లేనివానికి ఎల్లప్పుడు దుఃఖము సంభవిస్తుంది.

**12) ఇక నాకెక్కడ వసింపదగుదు.**

జ. ఇక నుండి నేనిక్కడ నివసించుట మంచిది గాదు.

**13) దీనికైమైనను నిమిత్తము లేక మానదు.**

జ. దీనికి (ఎలుకకు) ఈ విధంగా ఎగరడానికి కారణము లేకుండా వుండదు.

**14) ఉదరమున కయిపరుగ గోజక ప్రాప్త లాభమునకు సంతోషించు వాడాక్కుడు లోకమునందు ధన్యుడు.**

జ. పొట్ట కూటికొరకు ఇతరులను పీడించి తినక, దొరికిన దానితో సంతోషించువాడు ధన్యుడు.

**15) యాచనా వృత్తి సమస్త గౌరవాన్ని హరిస్తుంది?**

జ. (బక్షా) ముష్టి ఎత్తుకొని జీవిస్తే సమస్త గౌరవము పోతుంది.

**16) ధనము సర్వ శ్రేయములకు నిదానము.**

జ. ధనము అన్ని శుభాలకు మూలం.

**17) దారిద్ర్యము సర్వ శూన్యం.**

జ. దారిద్ర్యము అన్నిటిని లేకుండ చేస్తుంది.

**18) లోభము మోహమును పుట్టించును.**

జ. అత్యాశ (దురాశ) అజ్ఞానమును పుట్టించును.

**19) ఈ తావు ముత్తాతలు సంపాదించిన కాణాచిగాదు.**

జ. ఈచోటు తాత ముత్తాతలు సంపాదించిన నివాసము గాదు.

**III.(ఆ) కర్తరి – కర్మణి వాక్యములు** 1 మార్కులు

**3. కర్తను ప్రధానంగా చేస్తూ వ్రాయబడిన వాక్యములు కర్తరి వాక్యములు.**

**ఉదా :** పోతన భాగవతమును రచించెను. (పోతన – కర్త, భాగవతము – కర్మ, రచించెను – క్రియ) ఇందులో కర్తను ప్రధానంగా వ్రాయబడింది.

కర్మను ప్రధానంగా చేస్తూ వ్రాయబడిన వాక్యములు కర్మణి వాక్యములు అంటారు. కర్మణి వాక్యములో తృతీయా విభక్తియైన చే, చేత, అను విభక్తులతోపాటు "బడు" అను ధాతువు ఉపయోగింప వలెను.

పై ఉదాహరణములో కర్మను ప్రధానంగా చేస్తే "భాగవతము. పోతనచే వ్రాయబడింది" అను సమాధానము వచ్చును. ఇందులో చే, బడు అను ధాతువు ఉపయోగించబడినది. అనగా కర్తకు తృతీయా విభక్తి, క్రియకు "బడు" ధాతువు చేరిందని గమనించండి.

1) **కర్మణి వాక్యం** : దున్నే వానికి భూమి నిచ్చే హక్కు తయారయింది.

**కర్తరి వాక్యం** :

2) **కర్తరి వాక్యం** : బూర్గుల వారు మంచి నిర్ణయాలు తీసుకున్నారు.

**కర్తరి వాక్యం** : బూర్గుల వారిచే మంచి నిర్ణయాలు తీసుకొనబడ్డాయి.

**3)** **కర్తరి వాక్యం** : వారి న్యాయవాద పటిమ ఇతరులను అబ్బుర పరచింది.
**కర్మణి వాక్యం** : వారి న్యాయవాద పటిమ ఇతరులచే అబ్బుర పరచబడింది.

**4)** **కర్మణి వాక్యం** : రేఖా మాత్రంగ నా భావాలు ఇక్కడ పొందుపరచబడ్డాయి.
**కర్తరి వాక్యం** : రేఖా మాత్రంగ నా భావాలు పొందుపరచాను.

**5)** **కర్తరి వాక్యం** : పర్షియన్ ట్యూటర్‌గా ఆయన కొంతకాలం పనిచేశాడు.
**కర్మణివాక్యం** : పర్షియన్ ట్యూటర్‌గా ఆయనచే కొంతకాలం పనిచేయ బడింది.

**6)** **కర్తరి వాక్యం** : ఆయన కన్ను మూసిన విషయం పత్రికలలో వ్రాశారు.
**కర్మణివాక్యం** : ఆయన (చే) కన్ను మూయబడిన విషయం పత్రికలలో వ్రాయబడింది.
(లేదా) ఆయన కన్ను మూసిన విషయము పత్రికలలో వ్రాయబడింది.

**7)** **కర్తరి వాక్యం** : ఒడ్డు కృష్ణమూర్తిగారు ఎన్నో మంచి విషయాలు చెప్పారు.
**కర్మణివాక్యం** : ఒడ్డు కృష్ణమూర్తిగారిచే ఎన్నో మంచి విషయాలు చెప్పబడ్డాయి.

**8)** **కర్తరి వాక్యం** : ప్రజలు శాంతిని కోరు తున్నారు.
**కర్మణి వాక్యం** : ప్రజలచే శాంతి కోరబడుచున్నది.

**9)** **కర్మణి వాక్యం** : నూతన యౌవనములో శ్రీనాధునిచే మరుత్తరాట్చరిత్ర వ్రాయబడింది.
**కర్తరివాక్యం** : శ్రీనాధుడు నూతన యౌవనములో మరుత్తరాట్చరిత్రను వ్రాశారు.

**10)** **కర్మణి వాక్యం** : ప్రధానోపాధ్యాయులచే పాఠశాలకు సెలవు ప్రకటించబడింది.
**కర్తరి వాక్యం** : పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు సెలవు ప్రకటించారు.

**11)** **కర్తరి వాక్యం** : సంఘ సంస్కర్తలు దురాచారాలను నిర్మూలించిరి.
**కర్మణి వాక్యం** : సంఘ సంస్కర్తచే దురాచారాలు నిర్మూలించబడ్డాయి.

**12)** **కర్మణి వాక్యం** : చరిత్ర సాగిన క్రమాన్ని ప్రతి వాళ్ళచే ప్రశ్నించబడింది.
**కర్తరి వాక్యం** : ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని.

## III.4. ప్రత్యక్ష - పరోక్ష కథనములు

**(అ). ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంగా వ్రాయండి.** – 2 మార్కులు

ఒక విషయము నేరుగా ఉద్ధరణ చిహ్నాలు (‘ ’) ఉంచి చెప్పినచో దానిని ప్రత్యక్ష కథనము అంటారు.

ఉదా : “నన్ను మీరు క్షిమించవలయును” కవి అన్నది ప్రత్యక్ష కథనములోని వాక్యమును పరోక్ష కథనములోనికి మార్చునపుడు భావాన్ని స్వీకరించాలి. ఉద్ధరణ చిహ్నాలు తొలగించి “అని” చేర్చాలి. ఉత్తమ పురుష పదాలు – నేను, నా, మా, మున్నగు పదాలు ప్రధమ పురుషలకి మార్చునపుడు నేను – తానుగా నా– తన, గా మేము – దాముగా, నన్ను – తనను, నాకు – తానకు, ఇలా మారుతాయి. పై ఉదాహరణలో నన్ను – తానుగా మారి మీరు – వారుగా మారి. “అని” చేరిస్తే తనను వారు క్షమించవలయునని కవి అన్నారు. ఉద్ధరణ చిహ్నాలు తొలగించాలి.

**1)** “నా రచనలలో నా జీవితం ఉంటుంది”. అని రచయిత మిత్రునితో చెప్పాడు. (ప్రత్యక్ష కథనము)
తన రచనలలో తన జీవితం ఉంటుందని రచయిత మిత్రునితో చెప్పాడు. (పరోక్ష)

2) **ప్రత్యక్ష** : "ఇది అంతర్జాతీయ సమస్యగా మారుతుంది జాగ్రత్త" అని అతడిని బెదిరించింది మొల్ల.

**పరోక్ష** : అది అంతర్జాతీయ సమస్యగా మారుతుందని జాగ్రత్త అని మొల్ల అతడిని బెదిరించింది.

3) **ప్రత్యక్ష** : "చిన్నప్పటినుండి తనకు తెలుగన్న అభిమానము" అని అన్నాడు.

**పరోక్ష** : చిన్నప్పటినుండి తనకు తెలుగన్న అభిమానము" అని అన్నాడు.

4) **ప్రత్యక్ష** : "నన్ను ఉపన్యాసరంగము నొద్దకు తీసుకొని పోయిరి" అన్నాడు శాస్త్రి

**పరోక్ష** : తనను ఉపన్యాస రంగమునొద్దకు తీసుకొని పోయిరని అన్నాడు శాస్త్రి

5) **ప్రత్యక్ష** : తను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను" అని అమ్మతో అన్నాడు.

**పరోక్ష** : "నేను నేటి సినిమాలను చూడలేక పోతున్నాను" అని అమ్మతో అన్నాడు.

6) **ప్రత్యక్ష** : "అతని కివ్వాల్సింది ఏమి లేదని నాతో అన్నాడు.

**పరోక్ష** : "నీకివ్వాల్సింది ఏమి లేదు" అని నాతో అన్నాడు.

7) **ప్రత్యక్ష** : "సుందర కాండ చదువు" నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

**పరోక్ష** : సుందర కాండ చదవమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

8) **ప్రత్యక్ష** : వాళ్ళమ్మ చెప్పింది, "భాను ప్రకాష్ ఊరికి వెళ్ళాడు" అని.

**పరోక్ష** : వాళ్ళమ్మ చెప్పింది భాను ప్రకాష్ ఊరికెళ్ళాడని.

9) **ప్రత్యక్ష** : "ప్రజ్ఞ పద్యాలు పాడింది" అని అందరనుకుంటున్నారు.

**పరోక్ష** : ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరనుకుంటున్నారు.

10) **ప్రత్యక్ష** : తాను కూడ ఆలోచనలో పడ్డానని. నిజమేకదాని రచయిత అనుకున్నాడు.

**పరోక్ష** : "నేను కూడ ఆలోచనలో పడ్డాను, నిజమే కదా" అని రచయిత అనుకున్నాడు.

11) **ప్రత్యక్ష** : "నేను, నాపేరు, మావూరు అంతా ఒకటే" అని రామగిరి చెప్పారు.

**పరోక్ష** : తాను తన పేరు, తమ వూరు అంతా ఒక్కటే యని రామగిరి చెప్పాడు.

12) **ప్రత్యక్ష** : "నేను రాసే కవిత నా మనసులోని భావాలకు తార్కాణం" అన్నాడు కవి.

**పరోక్ష** : తాను రాసే కవిత తన మనసులోని భావాలకు తార్కాణమని కవి అన్నాడు.

13) **ప్రత్యక్ష** : "నా చేతనైన సహాయాన్ని నేను చేస్తాను" అన్నాడు మిత్రడు.

**పరోక్ష** : తన చేతనైన సహాయాన్ని తాను చేస్తానన్నాడు మిత్రుడు.

14) **ప్రత్యక్ష** : "నాకు యాత్రలు చేయడం ఇష్టం" అన్నాడు రవి.

**పరోక్ష** : తనకు యాత్రలు చేయడం ఇష్టమన్నాడు రవి.

15) **ప్రత్యక్ష** : "నువ్వు అల్లరి చేయవద్దు" అని ఉపాధ్యాయులు తనతో అన్నాడు.

**పరోక్ష** : తనను అల్లరి చేయవద్దని ఉపాధ్యాయులు నాతో అన్నాడు.

**III. 5, 6 ప్రశ్నలు ఈ క్రింది జాతీయములను వివరించండి. : 2 మార్కులు**

1) **పురిటిలోనే సంధి కొట్టడం :** పిల్లవాడు పుట్టినప్పటి నుండి పది రోజుల వరకు 'పురుడు' అంటారు. ఈ సమయములో సంధి అను వ్యాధి సంభవిస్తే పిల్లలు మరణిస్తుంటారు. సంధి అనగా తీవ్రమైన జ్వరము (టైఫాయిడ్) లాంటిది. దీనినే పురిటిలోనే సంధి కొట్టడం అంటారు. మనము ఏదైన ఒక పని మొదలు పెట్టగానే ఆటంకం కలిగి ఆ పని ఆగినపుడు ఈజాతీయమును వాడుతారు.

2) **కలుపుదీయడం :** పైరు పెరుగుదలకు హాని చేసే గడ్డి మొక్కలను కలుపు అంటారు. పైరు సక్రమంగా పెరిగి మంచి పంట నివ్వాలంటే ఈ కలుపు మొక్కలను ఏరిపారేయాలి. సమాజము బాగు పడాలంటే సమాజ ద్రోహులను కూడ ఏరి పారేయాలని తెలుపు నపుడు ఈ పదమును వాడుదురు.

3) **గ్రామోద్ధరణం :** గ్రామాలను ఉద్ధరించడము. (బాగు చేయడము) గ్రామోద్ధరణము మారుమూల గ్రామమలకు త్రాగునీటి సౌకర్యము, వైద్య, విద్య, బ్యాంకులు, రవాణాలు వంటి సదుపాయములు కల్పించి గ్రామాలను అన్ని విధాలుగా బాగు చేయడము.

4) **ఉన్నదంత ఊడ్చుకు పోవడం :** మనకున్నదంతా నాశనము కావడం. అధిక వర్షాలు గాలివాన, వరదలు, ఉప్పెనలు వచ్చి పంటలు దెబ్బతినినపుడు, దొంగలు మన సంపదను దోచుకొన్నపుడు, ఆత్మీయులు మోసం చేసినపుడు, సంపాదించిన ధనమును కొన్ని చిట్‌ఫండ్‌లు మోసం చేసినపుడు నష్టము కలిగిన సందర్భములో ఈజాతీయమును వాడుదురు.

5) **కారాలు – మిరియాలు నూరడం :** కారము, మిరియము రెండు మంట పుట్టించేవే. ఈ రెంటిని కలిపితే ఎలా ఉంటుందో మనము ఊహించుకోవచ్చు. అనూహ్యమైనది. ఒకరిపై మరొకరు తీవ్రమైన ఆవేశమును ప్రదర్శించినపుడు, కారాలు – మిరియాలు నూరుతున్నాడని ఈజాతీయమును వాడుతుంటారు.

6) **స్వస్తి చెప్పు :** స్వస్తి అనే పదమునకు క్షేమం, పుణ్యం, మంగళం, శుభం అను అర్థములుండేవి. కాల క్రమములో స్వస్తి చెప్పడం అను మాటకు ముగింపు పలకడం అను అర్థము వచ్చింది. సభా కార్యక్రమములో చివర స్వస్తి వాక్యము లుంటాయి. ఏదైనా చెడు అలవాట్లకు దూరమవుతున్న సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

7) **శ్రీరామ రక్ష :** శ్రీ రాముడు రక్షగా వుంటే ఎలాంటి ఆపదలు, బాధలు రావన్న విశ్వాసము లోకంలో ఏర్పడింది. ధైర్యవంతులు, బలహీనులు ఏవైనా సరే వారి ఆత్మ స్థైర్యమే వారికి శ్రీరామ రక్ష. శ్రీరాముడే రక్ష అని ముందుకు సాగిపోయే సందర్భములో ఈజాతీయమును వాడుదురు.

8) **రూపు మాపడం :** పోగొట్టుట, శాశ్వతంగా తొలగించడం, అను అర్థము గలదు. మనిషిలో వున్న చెడును గాని, సంగములోని దురాచారములను పూర్తిగా పోగొట్టాలి అను సందర్భములో రూపుమాపాలి అను జాతీయమును వాడుదురు.

9) **మాటమీద నిలబడటం :** మాట మీద నిలబడటం అంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం. మేమే నేల మీద నిలబడం, మాట మీద నిలుస్తాం. అంటుంటారు. హరిశ్చంద్రుడు, బలి, దధీచి, అర్జునుడు మున్నగు వారు మాటకోసం నిలబడ్డారు. ఈ కాలములో తమ నిజాయితీని ఋజువు పరచుకొను సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

10) **చివాట్లు పెట్టడం :** ఏదైనా తప్పుపని చేసినపుడు అరవడాన్ని చీవాట్లు పెట్టడం అంటారు. అధికారులు, తల్లి దండ్రులు, పెద్దవారు మనలను అపుడప్పుడు అరుచు సందర్భమును చివాట్లు పెట్టడం అంటారు.

11) **గుండెలు బరువెక్కడం :** గుండెలు బరువెక్కడం అంటే మానసిక ఒత్తిడిని తట్టుకోలేక పోవడం. వినకూడని విషయము విన్నప్పుడు గాని, మనస్సుకు బాధ కలిగించు విషయములు విన్నప్పుడు గాని వాటిని తట్టుకోలేనపుడు గుండెలు బరువెక్కుతాయి అని జాతీయమును వాడుతారు.

12) **నీరుకారి పోవడం :** దిగులు పడటం, నిరుత్సాహ పడటం, ధైర్యాన్ని కోల్పోవడం మున్నగు అర్థము స్ఫురించినపుడు ఈ జాతీయముఉ వాడుదురు.

13) **కనువిప్పు :** జ్ఞానోదయము అని అర్థము. కనువిప్పు అంటే మనో నేత్రము విచ్చుకొనుట. సరైన తప్పు చేసినపుడు జ్ఞానం కలిగి సత్యం తెలుసుకొను సందర్భములో "కనువిప్పు" అను జాతీయమును వాడుదురు.

14) **కాలం ధర్మం చెందడం :** కాలధర్మం చెదడం అంటే మరణించడం అని అర్థము. ఎవరైనా మరణించినపుడు చనిపోయినవారు అని చెప్పలేక కాల ధర్మం చెందినారని జాతీయమును వాడుదురు.

15) **తునాతునకలు :** తునాతునకలు అంటే భగ్నం అని అర్థం. ఏదైనా ఒక వస్తువు పగిలి చిన్నాభిన్నమైనపుడు, అనుకున్న పని భగ్నమైనపుడు జాతీయమును వాడుదురు.

16) **అగ్రతాంబూలం :** సభా వేదిక మీద గాని, లేదా ఇతర సమయములలో ముందుగా గౌరవించు సందర్భములోను, అగ్ర తాంబూలమంటారు. అక్కడున్న వారిలో ఆ వ్యక్తి అందరి కంటె గొప్ప వాడని గౌరవించడం.

17) **మంత్రాలకు చింతకాయలు రాలడం :** చింత కాయలు ఎన్ని మంత్రాలు చదివినా రాలవు. మంత్రాలతో చింతకాయలను రాలుస్తానని మోసపుచ్చే వారిని, కపట స్వాములను గురించి ఆ రోజులలో వుండే మూఢ నమ్మకాలను పోగొట్టే ప్రయత్నములో ఈ జాతీయమును వాడుదురు.

18) **మిన్నందు కోవడం :** మిన్ను అనగా ఆకాశం. ఆకాశంను అందుకోవడం అని అర్థం. మనకు సంతోషం కలిగినపుడు ఆకాశమంత ఎత్తు ఆనందము కలుగుతుందని అతిశయోక్తిగా చెప్పు సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

19) **గజ్జె కట్టడం :** కాలికి గజ్జె కట్టుకొని నాట్యం చేస్తారు. నాట్యం చేయడము అనేది గజ్జె కట్టడంతో ప్రారంభమౌతుంది. ఏదైనా ఒక పని ప్రారంభించే ముందుగా, అద్భుతంగా నాట్యం చేయు సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

20) **విజయవంతం కావడం :** మనము తలపెట్టిన పని ఎటువంటి ఆటంకము లేకుండా విజయము సాధించిన సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

21) **ఉలుకూ పలుకూ లేకపోవడం :** ఎవరు ఏమి మాట్లాడినా, తన మనస్సులో ఏమి ఉన్నా, పైకి మాత్రమే మాట్లాడ కుండ మౌనంగా వుండు సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

22) **కాలక్షేపం :** కాలమును కొందరు దుర్వినియోగము చేస్తుంటారు. కాని కాలము చాల విలువైనదని గమనించారు. గడచిన కాలము తిరిగి రాదని గుర్తించారు. ఏదో ఒక రకంగా కాలమును గడుపు వారి సందర్భములో ఈ జాతీయమును వాడుదురు.

23) **మాట వినడం :** మాట వినడం అంటే చెప్పిన మాట విని. ఆ ప్రకారం చేయడం.

24) **ఆమాట అట్లా వుంచు :** ప్రస్తుతం మాట్లాడే విషయాన్ని పక్కన పెట్టి మరొక విషయం గురించి మాట్లాడుటకు ముందు ఈ మాట అంటారు.

25) **అన్న మాట :** అన్నమాట అంటే చెప్పిన మాట మీద నిలబడటం. మాటన్నాక కట్టుబడతా, మాటిస్తే తప్పే రకం కాదు అను సందర్భములో ఉపయోగిస్తారు.

ఈ క్రింది పదములను సందర్భానుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్య ప్రయోగం చేయండి - 3మా॥
**(3 ప్రశ్నలు ఇవ్వబడును. 3 ప్రశ్నలకు సమాధాన మివ్వాలి. అదనపు ప్రశ్నలుండవు)**
**(7, 8, 9 ప్రశ్నలు)**

1) **పొద్దస్తమానం :** (పగలంతా సోమరిపోతులు పొద్దస్తమానం పనికిరాని కబుర్లతో కాలక్షేపం చేస్తారు.
2) **చమత్కారం (నేర్పు) :** మా తెలుగు ఉపాధ్యాయులు మంచి చమత్కారంగా మాట్లాడతారు.
3) **సాన్నిధ్యం (ఎదురు) :** దేవుని సాన్నిధ్యంలో మనమంతా సమానులమే.
4) **కష్ట ఫలం (శ్రమ ఫలితం) :** కష్ట ఫలంగానే విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధిస్తారు.
5) **కడుపులు మాడ్చుకొను :** వీధి బాలలు తిండి లేక కడుపులు మాడ్చుకొని జీవిస్తున్నారు.
6) **అడుగున పడిపోవు (కనిపించకుండా పోవు :** ప్రభుత్వ సహాయం కోసం నేను పెట్టుకున్న ధరఖాస్తును అడుగున పడవేశారు అధికారులు.
7) **శ్రీరామరక్ష (చిరకాల రక్ష) :** గాంధీజీ ధర్మ దీక్ష భారత దేశానికి శ్రీరామ రక్ష.
8) **రూపుమాపడం (పోగొట్టడం) :** వీరేశలింగం గారు సంఘములోని దురాచారములను రూపు మాపడానికి పాటు పడ్డారు.
9) **కారాలు-మిరియాలు నూరడం (మండిపడు) :** రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు కారాలు మిరియాలు నూరుకొంటాయి. (లేదా) నేను తప్పు చేస్తే మానాన్న నాపై కారాలు - మిరియాలు నూరతారు.
10) **స్వస్థిపలుకు (ముగింపు) :** పట్టుదల లేని వారు చాలా కార్యక్రమాలు ప్రారంభించి మధ్యలోనే స్వస్థి పలుకుతుంటారు.
11) **సిఫార్సు :** యన్.టి.ఆర్, పి.వి. నరసింహారావు గార్లకు భారతరత్న ఇవ్వాలని ముఖ్యమంత్రి యన్. చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.
12) **డబ్బు గుంజడం :** నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పిస్తామని మాయమాటలు చెప్పి డబ్బు గుంజడం అలవాటుగా మార్చుకున్నారు దళారులు.
13) **చీవాట్లు పెట్టడం :** ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడం లేదని కలెక్టరు గారు పనిచేయని అధికారులను చీవాట్లు పెట్టారు. (లేదా) నేను సరిగా చదవడము లేదని మా నాన్న గారు నన్ను చీవాట్లు పెట్టారు.
14) **మాటమీద నిలబడటం :** నిజాయితీ పరులు ఎల్లప్పుడు మాటమీద నిలబడతారు.
15) **గుండెలు బరువెక్కడం :** ప్రమాదంలో మరణించిన మా బంధువుల మరణ వార్త విని గుండెలు బరువెక్కినవి.
16) **నీరు కారిపోవడం :** కష్టాలలో వున్న వారు నీరు కారిపోవడం మంచిది గాదు.
17) **కనువిప్పు :** అల్లరి చిల్లరగా తిరిగే వారికి మా ఉపాధ్యాయుని మాటలు కనువిప్పు కలిగించాయి.
18) **కాలధర్మం చెందడం :** గాంధీజీ కాలధర్మం చెందినపుడు భారతజాతి దుఃఖములో మునిగిపోయింది.
19) **తునాతునకలు :** చేతి నుండి జారిపడిన గాజు గ్లాసు తునాతునకలైనది.
20) **ద్వార కవాటము :** పల్లెటూళ్ళలో రైతులు పొలములో శ్రమ పడి ఇంటికి వచ్చి రాత్రి తొందరగా ద్వారా కవాటములు మూస్తారు.

21) **వీక్షించు (చూచు) (విహార యాత్రకు) :** శ్రీశైలం వెళ్లి నప్పుడు నేను అక్కడి ప్రదేశాన్ని ఉత్సాహంగా వీక్షించాను.

22) **మచ్చెకంటి (చేప కనులు గల స్త్రీ) :** సినీ నటీమణులలో శ్రీదేవి జయప్రద, చక్కని మచ్చెకంటిగా పేరు తెచ్చు కున్నారు.

23) **కుందాడుట (నిందించుట) :** కష్టాలలో ఉన్న వారికి సహాయం చేయకపోయినా ఫర్వాలేదు కాని కుందాడుట మంచిది కాదు.

24) **భుక్తిశాల (భోజనశాల) :** విద్యార్థుల మందరము మధ్యాహ్నము భుక్తిశాలలో భోజనం చేస్తాము.

25) **అంగన :** (స్త్రీ) అంగనలపై జరుగు అత్యాచారాలను అరికట్టడము ప్రతి వారి బాధ్యత.

26) **తోరణము :** మా గుమ్మానికి మామిడి తోరణము కట్టాము.

27) **శ్రద్ధాసక్తులు :** చదువు మీద శ్రద్ధాసక్తులు చూపిస్తే మంచి విజయాన్ని సాధించవచ్చు.

28) **ప్రేమ-ఆప్యాయతలు :** ఉమ్మడి కుటుంబాలలో ప్రేమ ఆప్యాయతలు తగ్గిపోతున్నాయి.

29) **వన్నె చిన్నెలు :** మేనక తన వన్నె చిన్నెలు చూపి విశ్వామిత్రుని తపస్సు భంగ పరిచింది.

30) **సమయ సందర్భాలు :** సమయ సందర్భాలను బట్టి హాస్యంగా మాట్లాడాలి.

31) **హాయి సౌఖ్యాలు :** వృద్ధాప్యంలో నున్న తల్లి దండ్రులకు హాయి సౌఖ్యాలు కుమారులు, కూతుర్లు కల్పించాలి.

32) **అగ్రతాంబూలం :** (ఎక్కువ గౌరవాన్ని ఇవ్వడం) ధర్మరాజు శ్రీకృష్ణుడికి అగ్రతాంబూలాన్నిచ్చి గౌరవించారు.

33) **ధర్మ విధి :** పూర్వకాలంలో మహర్షులు ధర్మవిధిని అనుసరించి యాగాలు చేశారు.

34) **గజ్జె కట్టడం :** భరత నాట్యముతో గజ్జెలు కట్టుకొని నాట్యం చేస్తారు.

35) **దిక్కులు పిక్కటిల్లటం :** ప్రమాదం జరిగినపుడు దిక్కులు పిక్కటిల్లేటట్లు అరుస్తారు.

36) **అమృతహస్తం :** వీధి బాలలకు లక్ష్మీకాంతం అందించిన చేయి అమృత హస్తము.

37) **కన్నీరు తుడవడం :** ధనవంతులు నిరుపేదల కన్నీరు తుడవాలి.

38) **పఠనీయ గ్రంథం :** భగవద్గీత భారతీయులందరికి పఠనీయ గ్రంథము.

39) **అలుగులువారు :** హుద్ హుద్ తుఫాన్‌లో సర్వం కోల్పోయి అలుగులు వారుగా దుఃఖిస్తున్నారు.

40) **రోమాంచ సమ్మిళితం :** పాత మిత్రుని కలిసిన ఆనందముతో ఒక్కసారిగా రోమాంచిత సమ్మేళితమైనది.

41) **కళవళపడు :** తెలివైన విద్యార్థినిగా పేరుపొందిన శిరీష పరీక్ష ఫలితాల్లో తన నెంబర్ కనిపించకపోయే సరికి కళవళ పడింది.

**ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములను గుర్తించుము.**

**III. 10. 10** ప్రశ్న **: వ్యతిరేక వాక్యము. ఇందులో నాలుగు జవాబులుంటాయి.**

**10.** ఒక దానిని గుర్తించాలి – 1 మార్కు

**1) ఉదా : నాకు క్రికెట్ ఆడటం చాలా ఇష్టం __________ వ్యతిరేక వాక్యము ఏది?**

**అ)** నాకు క్రికెట్ ఆడటం చాలా ఇష్టం లేదు.

**ఆ)** నాకు క్రికెట్ ఆడటం అయిష్టం

**ఇ)** నాకు క్రికెట్ ఆడటం ఇష్టం లేదు

**ఈ)** నాకు క్రికెట్‌తప్పితే ఇంకేది ఇష్టం లేదు.

వ్యతిరేక వాక్యము గుర్తించేటప్పుడు క్రియను గుర్తించాలి. క్రియా పదమునకు వ్యతిరేకముగ గుర్తించాలి.

**2) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు కావు –**

**అ)** సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు.

**ఆ)** సిటీ అంటే అన్ని బ్యూటీ బిల్డింగ్ మాత్రమే.

**ఇ)** సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్ అవును

**ఈ)** సిటీ అంటే అన్నీ బిల్డింగ్‌లు కూడా.

**3) వృద్ధుడు పిల్లవాడికి డబ్బులు ఇచ్చినాడు.**

**అ)** వృద్ధుడు పిల్లవాడికి డబ్బులు ఇవ్వాలను కున్నాడు

**ఆ)** వృద్ధుడు పిల్లవాడికి డబ్బులు ఇవ్వలేదు

**ఇ)** వృద్ధుడు పిల్లవానికి డబ్బులు ఇవ్వకూడదను కున్నాడు

**ఈ)** వృద్ధుడు పిల్లవానికి డబ్బులు ఇస్తుంటే తీసుకోలేదు.

**4) నా మాతృభూమి ఎంతగొప్పదో తెలుసుకున్నాను.**

**అ)** నా మాతృభూమి ఎంత గొప్పదో తెలుసు కోవాలనుకున్నాను.

**ఆ)** నా మాతృభూమి ఎంత గొప్పదో తెలుసుకోవాలి.

**ఇ)** నా మాతృభాష ఎంత గొప్పదో తెలుసుకుంటాను.

**ఈ)** నా మాతృభూమి ఎంత గొప్పదో తెలుసుకోలేదు.

**5) నేను రామాయణమును చదివాను**

**అ)** నేను రామాయణము చదివితిని

**ఆ)** నేను రామాయణము చిన్నప్పుడే చదివాను

**ఇ)** నేను రామాయణము చదవలేదు

**ఈ)** నేను రామాయణము చదవాలను కుంటున్నారు.

**III. 11, 12, 13, 14వ** ప్రశ్నలు **వాక్యములకు సంబందించినవి.**

**ఆ ప్రశ్నలు ఈ విధముగా వుండును.**

**1) క్త్వార్థం :** భూత కాలిక అసమాపక క్రియను క్త్వార్థం అంటారు.

**ఉదా :** రాముడు లంకకు వెళ్ళి రావణునితో యుద్ధం చేసి, జయించి.

సీతను తీసుకొని అయోధ్యకు వచ్చాడు.

పై వాక్యములోని క్రియలన్ని ఇకారముతో అంతమవుతాయి. దీనినే క్త్వార్థక క్రియ అంటారు. తిని, వచ్చి, చేరి, మున్నగునవి క్త్వార్థం.

**శత్రర్థకం :** వర్తమాన అసమాపక క్రియను శత్రర్థకం అంటారు.

**ఉదా :** మాధవి ఆలోచిస్తూ పుస్తకము చదువుతుంది.

పై ఉదాహరణలో ఆలోచి ధాతువుకు "తూ" ప్రత్యయము చేరుతుంది.

**చేదర్థకం :** చేత్ అనగా "అయితే" అని అర్థము లదు. అయితే అను ప్రత్యయము చేరితే దానిని చేదర్థకం అంటారు.

**1)** వర్షాకాలంలో వానలు పడితే పంటలు పండుతాయి. (ఇది ఏ రకమైన వాక్యము)

అ) బేదర్థకం ఆ) క్త్వార్థం ఇ) శత్రర్థకం ఈ) కర్తరి వాక్యం

**2)** కవిత గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకాలు తెచ్చింది (ఇది ఏరకమైన వాక్యము)

అ) క్త్వార్థకం ఆ) చేదర్థకం ఇ) శత్రర్థకం ఈ) ఆత్మర్థకం

**క్త్వార్థకం ఉదాహరణలు :**

భాస్కర్ ఆటలు ఆడి అలసి పోయాడు

రాము చదువుకొని నిద్రపోయాడు.

**శత్రర్థకం :**

పుస్తకం చదువుతూ ముఖ్య అంశాలు వ్రాసుకొన్నది.

సౌజన్య క్రిందపడుతూ, లేస్తూ సైకిలు త్రొక్కుతుంది.

సలీమా పాడుతూ నాట్యం చేస్తుంది.

మాధవి ఆలోచిస్తూ పుస్తకం చదువు తున్నది.

రవి అన్నం తినుచూ టి.వి. చూస్తున్నాడు.

సుగుణ వంట చేస్తూ పాటలు వింటోంది.

తప్పని చెప్పనను సెల్‌ఫోన్ (చరవాణి)లో మాట్లాడుతూ ఆటో నడుపుతున్నాడు.

పద్మ చదువుతూ నిద్రపోయింది.

ఉపాధ్యాయుడు పాఠం చెప్తూ రాస్తున్నాడు.

నాన్న కాఫీ తాగుతూ పేపర్ చదువు తున్నాడు.

వినతి ఉల్లిపాయలు తరుగుతూ కన్నీరు కారుస్తుంది.

రవి చిత్రం చూస్తూ ఆనందిస్తున్నాడు.

**చేదర్థక వాక్యాలు :** "అయితే" అను ప్రత్యయము వచ్చును.

**1)** సరిగ్గా మందులు వాడితే జబ్బు తగ్గుతుంది.

**2)** రంగయ్యకు రెక్కాడితే గాని డొక్కాడదు.

**3)** వానలు పడితే పంటలు పండుతాయి.

**4)** మొక్కలునాటితే పర్యావరణము బాగుంటుంది.

**5)** మంచిపుస్తకాలు చదివితే అజ్ఞానం తొలగుతుంది.

**6)** కష్టపడి పనిచేస్తే ఫలితం వస్తుంది.

**వాక్య భేదాలు**

**ఆశ్చర్యార్థక వాక్యం :** ఆశ్చర్యమునకు సంబంధించిన వాక్యము

**ఔరా** ! ఏమి ఈ రచనా వైవిధ్యము.

ఆహా ! ఎంత బాగుందో !

ఓహో ! ఎంత సొగసో !

**విధ్యర్థక వాక్యం :** పనిని ఖచ్చితంగా చేయాలి అనే అర్థము సూచిస్తుంది.

1) చేతులు కడుక్కో !

2) పాఠాలు చదువుకో

**నిషేదార్థక వాక్యం :** పనిని ఖచ్చితంగా చేయవద్దు అను అర్థము సూచిస్తుంది.

1) అల్లరి చేయవద్దు

2) చాలాసేపు టి.వి. చూడొద్దు

3) వర్షంలో ప్రయాణం చేయవద్దు

4) మీరు రావద్దు

**ప్రశ్నార్థక వాక్యం :** ప్రశ్నిస్తున్నట్లుగా వుండు వాక్యము

నువ్వు వచ్చావు, అమ్మ రాలేదా? వారందరికి ఏమైంది?

హోంవర్కు (ఇంటిపని) చేయలేదా?

ఏం, ఎప్పుడొచ్చావు? ఎవరా పైడిబొమ్మ?

**హేత్వర్థక వాక్యం :** హేతువు అనగా కారణము. మొదటి విషయము రెండో విషయమునకు కారణము.

నీరు లేక పంటలు పండలేదు. (నీరు లేదు కావున పంట పండలేదు)

ఆరోగ్యము సరిగా లేక బడికి రాలేదు.

నాన్న ఆఫీసువుండుట వలన పెళ్ళికి రాలేదు.

**సందేహార్థక వాక్యం :** అనుమానం, సందేహం కలిగిన వాక్యాలను

రవి పనిచేస్తాడో ? చెయ్యడో ?

అన్నయ్య పండుగకు వస్తాడో ? రాడో ?

**ఆశీర్వాద్యర్థక వాక్యం :** ఆశీర్వదిస్తునట్లు వుండు వాక్యములు

1) నువ్వు హాయిగా వుండు

2) నువ్వు నూరేళ్ళు వర్ధిల్లు

**ప్రార్థనాద్యర్థక వాక్యం :** ప్రార్థన అను అర్థాన్ని సూచించు వాక్యములు

1) అక్క చెప్పేది విను

2) గురువును గౌరవించు

3) దయచేసి ఈ పనిచేయండి

**అనుమత్యర్థకవాక్యం :** ఏదైనా పని చేయటానికి అనుమతిని తీసుకొను అర్థాన్ని సూచిస్తుంది.

1) లోపలికి రావచ్చు 2) మీరు తినవచ్చు 3) మీరు ఇంటికి వెళ్ళవచ్చు.

**సామర్థ్యార్థక వాక్యం :** ఒక వ్యక్తి, వ్యవస్థ, యంత్రము ఏదైనా సరే సమర్థతను సూచించే వాక్యములు.

1) రవి కారును నడుపగలడు
2) టెండూల్కర్ క్రికెట్ బాగా ఆడగలడు
3) అర్జునుడు బాణమును వేయగలడు
4) అవధాని పద్యాలు చెప్పగలడు

**అప్యర్థక వాక్యం :**

**11, 12, 13, 14 వ ప్రశ్నలకు – 4 మార్కులు**

**కొన్ని వాక్యములను పరిశీలిద్దాము :**

| | | |
|---|---|---|
| **1)** మీరు రావద్దు | ________ | నిషేదార్థక వాక్యము |
| **2)** దయచేసి నన్ను కాపాడు | ________ | ప్రార్థనార్థక వాక్యము |
| **3)** మీరు రావచ్చు | ________ | అనుమత్యర్థక వాక్యము |
| **4)** వారందరికి ఏమైంది | ________ | ప్రశ్నార్థక వాక్యం. |
| **5)** నేను తప్పక వస్తాను | ________ | నిశ్చయార్థక వాక్యం |
| **6)** ఆహా! ఎంత బాగుంది | ________ | ఆశ్చర్యార్థక వాక్యం |
| **7)** వారు వెళ్ళవచ్చా? | ________ | సందేహార్థక వాక్యం |

**సామాన్య వాక్యములు – సంశిష్ట వాక్యములు 1 మార్కు**

**1) సామా :** శర్వాణి పాఠం చదివింది. శర్వాణి నిద్రపోయింది.
**సంశ్లి :** శర్వాణి పాఠము చదివి నిద్ర పోయింది.

**2) సామా :** మహతి ఆట ఆడింది. మహతి అన్నం తినింది.
**సంశ్లి :** మహతి ఆట ఆడి అన్నం తినింది.

**3) సామా :** శ్రీనిధి జడవేసుకుంది. శ్రీనిధి పూలు పెట్టుకుంది.
**సంశ్లి :** శ్రీనిధి జడవేసుకొని పూలు పెట్టుకుంది.

**4) సామా :** మాధవి పాఠం చదివింది, మాధవి పద్యం చెప్పింది.
**సంశ్లి :** మాధవి పాఠం చదివి పద్యం చెప్పింది.

**5) సామా :** శివాని కళాశాలకు వెళ్ళింది. శివాని పాటల పోటీలో పాల్గొన్నది.
**సంశ్లి :** శివాని కళాశాలకు వెళ్ళి పాటల పోటీలో పాల్గొన్నది.

**6) సామా :** నారాయణ అన్నం తింటాడు. నారాయణ నీళ్ళు తాగుతాడు.
**సంశ్లి :** నారాయణ అన్నం తింటూ నీళ్ళు తాగినాడు.

**7) సామా :** సుమంత్ పోటీలకు వెళ్ళాడు. సుమంత్ మంచి అలవాట్ల గురించి ప్రసంగించాడు.
**సంశ్లి :** సుమంత్ పోటీలకు వెళ్ళి మంచి అలవాట్లును గురించి ప్రసంగించాడు.

**సంశ్లిష్ట వాక్యములు 1 మార్కు**

**1)** రాము పాఠం చదివాడు. రాము పాఠం అర్థం చేసుకున్నాడు.
రాము పాఠం చదివి అర్థం చేసుకున్నాడు.

**2)** వైద్యుడు ప్రథమ చికిత్స చేశాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.

వైద్యుడు ప్రథమ చికిత్స చేసి మందులు ఇస్తాడు

**3)** అక్క టి.వీ. చూస్తున్నది. అక్క నృత్యం చేస్తున్నది.

అక్క టి.వీ. చూస్తూ నృత్యం చేస్తుంది.

**సంయుక్త వాక్యములు :** సమాస ప్రాధాన్యముగల వాక్యములను సంయుక్త వాక్యములు అంటారు.

**1)** **సా.వా. :** రామకృష్ణుడు గురువు. వివేకానందుడు శిష్యుడు.

**సంయు. వా :** రామకృష్ణ, వివేకానందులు గురుశిష్యులు.

**2)** **సా.వా. :** సీత సంగీతం నేర్చుకుంటుంది. సీత నృత్యం నేర్చుకుంటుంది.

**సంయు. వా :** సీత సంగీతము, నృత్యము నేర్చుకుంటున్నది.

**3)** **సా.వా. :** రంగారావుకు పాడటమంటే ఆసక్తి. రంగారావుకు వినడమంటే విరక్తి.

**సంయు. వా :** రంగారావుకు పాడటమంటే ఆసక్తి. వినడమంటే విరక్తి

**4)** **సా.వా. :** శ్రీను బడికి వచ్చాడు. జాన్ బడికి వచ్చాడు. ఇస్మాయిల్ బడికి వచ్చాడు.

**సంయు. వా :** శ్రీను, జాన్, ఇస్మాయిల్ బడికి వచ్చారు.

**5)** **సా.వా. :** ఆయన కవి. ఆయన గాయకుడు, ఆయన విద్యావేత్త.

**సంయు. వా :** ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల - మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్ –I [(ప్రథమ భాష)]

## పార్ట్ - ఎ మరియు బి.

సమయం : 2.30 గం. మొత్తం మార్కులు : 50

**సూచనలు :**

1) పార్ట్ – ఎ కి సంబంధించిన ప్రశ్నలకు ఏర్పాటు చేసిన సమాధాన పత్రము నందు సమాధానము వ్రాయండి.
2) పార్ట్ – బి కి సంబంధించిన ప్రశ్నలకు ప్రశ్నపత్రములోనే దానికి కేటాయించిన స్థలంలో సమాధానములను వ్రాసి దానిని పార్ట్ – ఎ సమాధాన పత్రముతో జతపరచండి.

### పార్ట్ – ఎ

**I. అవగాహన – ప్రతిస్పందన** **(5 మా)**

**1) ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి.**

అ. బీదల కన్న వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛ సౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాదనతి క్రమింపకు, పరస్పర మైత్రి మెలంగు, మిట్టి వౌ
వేదములంచెరుంగుము, వివేకనంధదిభినమ్ము చిత్తమా!

ఆ. దెసలను కొమ్మలొయ్యనతి దీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసఁగఁగ నూది నిక్కి రజనీశ్వరుఁడున్నత లీలఁ బేర్చునా
కసమను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసమ చయంబు గోయుట కోయనఁ బ్రాకె సముత్సుకాకృతిన్

**2) క్రింది పద్యాలలో ఒక దానికి పూరించి భావాన్ని రాయండి.** **(5 మా)**

ఇ. అనల జ్యోతులనీ . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . దుశ్చారిత్రముల్ సాగున్?

ఈ. వేద పురాణ శాస్త్ర . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . ఘల్లు ఘల్లనన్

**2) క్రింది గద్య భాగాన్ని చదవండి. ఇచ్చిన ఐదు ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మా॥**

కుందుర్తి ఆంజనేయులు రచించిన వచన పద్య ఖండిక "నగరంలో వాన" కవిత్వంలా మొదలై రాజకీయ శాసనంతో అంతమవుతుంది. అందరూ వాస్తవికత నుండి వ్యంగ్యాన్ని పుట్టిస్తే, ఇందులో కవి వ్యంగ్యం నుంచి వాస్తవికతను సృష్టిస్తాడు. ప్రబంధ కవి అయ్యల రాజు రామభద్రుడు వర్షధార నుంచి కవితా ధారను శ్లేషించాడు. అది కేవలం శబ్దగతమైన శ్లేష మాత్రమే ! ఇందులో భావ సంఘర్షణ నుండి వెలువడిన వ్యంగ్యం గుబాళిస్తుంది. కవి భావుకత వ్యంగ్య ధనువును ఎక్కుపెడితే సంస్కారం వాస్తవికత భాగాన్ని గుండెలకు గురిపెట్టి కొడుతున్నది. ఆ దెబ్బ తప్పదు. అది ఎంత సున్నితంగా తాకుతుందో అంత గాఢంగా ముద్ర వేస్తుంది. వచన పద్యం ఎంత సహజమైనదో ఈ ఖండికలోని రచన కూడా అంత సహజంగా రూపుదిద్దుకొన్నది. కుందుర్తి వాన కురిసింది నగరంలోనే అయినా ఆ వానలో తడిసింది మాత్రం సామాన్యుడి జీవనమే ! ఇందులో వాన, కేవలం, కేన్వాసు మాత్రమే ! దాన్ని ఆధారం చేసుకొని కవి చిత్రించిన వాస్తవిక దృశ్యాలు మనల్ని నిలబెట్టి ఆలోచింపజేస్తాయి.

**అ)** కవులు సామాన్యంగా వ్యంగాన్ని ఎలా సృష్టిస్తారు ?

**ఆ)** అయ్యల రాజు రామభద్రుడి కవితాధారను విశ్లేషించండి ?

**ఇ)** కుందుర్తి నగరంలో వాన కవితను ఏ శైలిలో రాశాడు ?

**ఈ)** నగరంలో వాన కవితలోని ప్రధానాంశం ఏమిటి ?

**ఉ)** కుందుర్తి వాస్తవికత ఎలాంటిది ?

## II. స్వీయ రచన

**1) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి 4 × 2 = 8 మా॥**

**అ)** బసవేశ్వర పరిణయం పాఠం ఆధారంగా పాల్కురికి సోమనాధుని రచన శైలిని సొంత మాటల్లో వ్రాయండి ?

**ఆ)** ధన్యుడు పాఠ్యాంశం నేపథ్యం గూర్చి వ్రాయండి ?

**ఇ)** వృద్ధుడు వార పత్రికలో చదివిన కథ ఏమిటి ?

**ఈ)** నగరం మహావృక్షం మీద ఎవరికి వారే ఏకాకి అనే పంక్తుల్లోని వాస్తవాన్ని వివరించండి ?

**2) ఈ క్రింది వానిలో ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం వ్రాయండి.**

**అ)** ఎర్రన వెన్నెలను వర్ణించిన తీరును మీ సొంత మాటల్లో రాయండి

(లేదా)

భిక్ష పాఠం ఆధారంగా కాశీపట్టణ గొప్పతనాన్ని వివరించండి.

**ఆ)** యక్షుడి అప్పు ఆధారంగా కేశవరావు కుటుంబ స్థితిగతులను వివరించండి.

(లేదా)

చిత్రగ్రీవం పాఠం ఆధారంగా పావురాల జీవన విధానాన్ని వివరించండి.

## పార్ట్ - బి

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)** **10 × 1 = 10 మా॥**

**1) ఋషులు శమం, దమం కలిగి ఉంటారు.** [ ]
**(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)**
అ) శ్రవణం ఆ) అశాంతి
ఇ) శాంతి ఈ) శ్రమ

**2) రాజు స్వంత ఇల్లు కట్టుకొని వస్త్రములను దానం చేసెను.** [ ]
**(గీత గీసిన పదానికి నానార్థ పదం గుర్తించండి)**
అ) వాసం ఆ) వాటిక
ఇ) వ్యాసంగం ఈ) వ్యాయం

**3) సామాన్యులైన స్త్రీలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొందిరి.** [ ]
**(సమాస పదం గుర్తించండి)**
అ) అసామాన్య స్త్రీలు ఆ) సమాన స్త్రీలు
ఇ) స్త్రీలు సమానులు ఈ) సామాన్య స్త్రీలు

**4) అమృతమములైన కిరణాలు కలవాడు** [ ]
**(వ్యుత్పత్యర్థ పదం గుర్తించండి)**
అ) శుభకరుడు ఆ) సుధాకరుడు
ఇ) దినకరుడు ఈ) అర్కకరుడు

**5) షష్ఠీ తత్పురుష సమాసానికి ఉదాహరణ** [ ]
అ) ప్రముఖ దినం ఆ) నాలుగవ గీతం
ఇ) మానవ చరిత్ర ఈ) అసాధారణం

**6) అభిమానం మంచిదే దురభిమానం కీడు కలిగిస్తుంది** [ ]
**(గీత గీసిన పదాన్ని విడదీయండి)**
అ) దుః + అభిమానం ఆ) ధురభి + అభిమానం
ఇ) దుర్ + అభిమానం ఈ) దురః + అభిమానం

**7) పూరెమ్మ అందంగా ఉన్నది** [ ]
**(గీత గీసిన పదం ఏ సంధి)**
అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) విసర్గ సంధి
ఇ) రుగాగమ సంధి ఈ) ప్రాతాది సంధి

**8) బూర్గుల రామకృష్ణ గారు బహుముఖ ప్రజ్ఞ కలవాడు** [ ]
**(గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)**
అ) పానం ఆ) పగ్గియ
ఇ) పక్కి ఈ) పూరం

9) తం(డి! హరి జేరుమనియెడి తం(డి, తం(డి [ ]

(ఈ వాక్యంలో ఏ అలంకారం ఉంది)

అ) యమకము

ఆ) వృత్యను (పాసము

ఇ) లాటాను (పాసము

ఈ) ముక్తపద (గస్తము

10) "ఉత్పలమాల" గణాలను గుర్తించండి [ ]

అ) భ, ర, న, భ, భ, ర, వ

ఆ) మ, స, జ, స, త, త, గ

ఇ) న, జ, భ, జ, జ, జ, ర

ఈ) స, భ, ర, న, మ, య, వ

11) "ఇల్లాలింటికి దీపమౌననగ హీహీయంచు మందుల్ మహా"

(ఈ పాదంలో గురు, లఘువులు గుర్తించి ఏ పద్య పాదమో రాయండి). 2 మా॥

12) "మేఘుదంబుధికి పోయి జలంబు తెచ్చి ఇస్తాడు. లోకోపకర్తల కిది సహజ గుణము" ఈ వాక్యంలోని అలంకారం గుర్తించి లక్షణాలు రాయండి. 2 మా॥

13) పల్లెలే దేశానికి పట్టు గొమ్మలు అని (గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కలలు కన్నారు. జన పదాన్ని బాగుపరచడమే దేశ సౌభాగ్యంగా తలచారు.

(ఈ వాక్యంలో పర్యాయపదాలు గుర్తించండి)

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల - మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్ –I [(ప్రథమ భాష)]

## పార్ట్ - ఎ మరియు బి.

సమయం : 2.30 గం. మొత్తం మార్కులు : 50

సూచనలు :

1) పార్ట్ – ఎ కి సంబంధించిన ప్రశ్నలకు ఏర్పాటు చేసిన సమాధాన పత్రము నందు సమాధానము వ్రాయండి.

2) పార్ట్ – బి కి సంబంధించిన ప్రశ్నలకు ప్రశ్నపత్రములోనే దానికి కేటాయించిన స్థలంలో సమాధానములను వ్రాసి దానిని పార్ట్ – ఎ సమాధాన పత్రముతో జతపరచండి.

### పార్ట్ – ఎ

**I. అవగాహన – ప్రతిస్పందన**

**1) ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి.** **(5 మా)**

అ. శివరాజంతట మేల్మొసుంగుఁదెరలో – న్నిగ్గాంబుదచ్ఛాయలో
నవసౌదామిని!బోలు ను యవన కాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱ!గ! జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భుజంగము పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ?"

ఆ. ఆకంఠంబుగ నిట్టు మాధుకర బిక్షాన్నంబు భక్షింప!గా
కేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవె!
నీ కంటిన్ యతిహీనులే కటకటా! నీ హర ముష్టింపచుల్
శాకహారులు! గందభోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్!

**2) క్రింది పద్యాలలో ఒక దానికి పూరించి భావాన్ని రాయండి.** **(5 మా)**

ఇ. సురచిరతారకా కుసుమ . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . పశ్చిమదిక్తటంబునన్

ఈ. సిరిలేకైన విభూషితుండె . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . నీతి వాచస్పతీ !

**2) ఈ క్రింది పేరా చదివి ఐదు ప్రశ్నలు రాయండి.** **5 మా॥**

బతకడానికి ఉద్యోగం వెతుక్కుంటారు కొందరు. జీవితానికి అర్థం వెతుక్కుంటారు. మరికొందరు. ..... లక్ష్మీకాంతం రెండో కోవకు చెందుతారు. ఒక బిడ్డ కన్నీరు తుడవడమే భాగ్యం. ఒక బిడ్డకు తల్లి అవడం ఇంకా భాగ్యం అలాంటిది లక్ష్మీకాంతం అరవై ఎనిమిది మంది అనాథలకు అమ్మలా మారారు. వారికి కంటిపాప అయ్యారు. పైపైన చేస్తే ఉద్యోగం అవుతుంది. హృదయాలలో నుంచి చేస్తే మానవత్వం అవుతుంది. లక్ష్మీకాంతం మానవీయ మూర్తి. వీధి బాలలుగా ముద్ర పడిన అనాథలకు విశాఖ వాకిట నేడు ఒక అమృతహస్తం దొరికింది. కన్నతల్లి ఒడి దక్కినట్టయ్యింది. వీరి జీవితాలకు అండగా నేనుంటానంటూ పోదూరి లక్ష్మీకాంతం ముందుకు వచ్చింది. మాటలు కాదు. గత పదేళ్ళుగా ఆప్యాయతానురాగాలను చేతల్లో చూపుతోంది. అరవై ఎనిమిది మంది వీధి బాలల (స్ట్రీట్ చిల్డ్రన్)కు అమ్మగా అవతరించింది. కన్న బిడ్డల కంటే వీధి బాలలనే ఎక్కువగా చూసుకుంది.

**1)**

**2)**

**3)**

**4)**

**5)**

## II. స్వీయ రచన

**1) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి** **4 × 2 = 8 మా॥**

**అ)** "ఎర్రన" కవిని గురించి వ్రాయండి.

**ఆ)** బూర్గుల – పి.వి. గార్ల సంబంధం గురు శిష్య సంబంధం లాంటిది. దీనిని సమర్థిస్తూ వ్రాయండి.

**ఇ)** "వచన కవిత" ప్రక్రియను గురించి వ్రాయండి.

**ఈ)** "చిత్రగ్రీవం" తండ్రి పక్షి గురించి వ్రాయండి.

**2) ఈ క్రింది వానిలో ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం వ్రాయండి.**

**అ)** నేడు నగర జీవనం ఎందుకు క్లిష్టంగా మారిందో "నగర గీతం" పాఠ్యాంశం ఆధారంగా విశ్లేషించండి.

(లేదా)

బసవేశ్వరుని వివాహం జరిగిన విధానాన్ని వివరించండి.

**ఆ)** ధన్యుడు అనే పేరు హిరణ్యకుని వృత్తాంతానికి ఎలా సరిపోయిందో సమర్థించండి.

(లేదా)

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి కారణాలను వివరించండి.

## పార్ట్ - బి

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)** **10 × 1 = 10 మా॥**

**1) వ్యక్తి గొప్పతనాన్ని తెల్పడానికి ప్రవర్తనే గీటురాయి.** [ ]
**(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)**
అ) అద్దం ఆ) సౌందర్యం
ఇ) అర్ధం ఈ) నిదర్శనం

**2) ఈ మనుష్యుడు దుష్కార్యములను నేటితో వదలు చున్నాడు.** [ ]
**(గీత గీసిన పదానికి నానార్థ పదం గుర్తించండి)**
అ) వీడు ఆ) వాడు
ఇ) కాదు ఈ) బోదు

**3) సేవ అనెడి వృత్తి** [ ]
**(సమాస పదం గుర్తించండి)**
అ) షష్టి ఆ) విశేషణ
ఇ) రూపక ఈ) ద్వంద్వం

**4) లక్ష్మీదేవి భర్త** [ ]
**(వ్యుత్పత్త్యర్థ పదం గుర్తించండి)**
అ) శ్రియఃపతి ఆ) శ్రేయోపతి
ఇ) భిక్షపతి ఈ) మహీపతి

**5) సంభావన పూర్వపద కర్మధారయ సమాసానికి ఉదాహరణ** [ ]
అ) నల్దిక్కులు ఆ) గంగానది
ఇ) దినము దినము ఈ) సూర్య చంద్రుడు

**6) 'పట్టపగలు' సరైన విడదీసే విధానం.** [ ]
అ) పట్టలు+ పగలు ఆ) పట్ట + పగలు
ఇ) పగలు + పగలు ఈ) ప + టపగలు

**7) వాఙ్మయం పదం ఏ సంధి** [ ]
అ) అకార సంధి ఆ) విసర్గ సంధి
ఇ) అనునాసిక సంధి ఈ) సవర్ణదీర్ఘ సంధి

**8) "హృదయం" పదానికి వికృతి పదం గుర్తించండి.** [ ]
అ) ఉదయం ఆ) ఎద
ఇ) ఉల్లాసం ఈ) గీరం

**9) అమందానంద సందోహసుందర హృదయార విందము . . . . ఇందులో ఏ అలంకారం ఉంది.** [ ]
అ) లాటానుప్రాసం ఆ) వృత్యనుప్రాసం
ఇ) ఉపమాలంకారం ఈ) అంత్యాను ప్రాసం

10) మ, స, జ, స, త, త, గ – ఏ పద్య పాదానికి చెందినది. [ ]

అ) ఉత్పలమాల

ఆ) చంపకమాల

ఇ) శార్దూలం

ఈ) మత్తేభం

11) "బీదలకన్నా వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛ సౌఖ్య సం" 2 మా॥

ఈ పాదములో గరు, లఘువులు గుర్తించి ఏ పద్యపాదమో పేర్కొనండి)

12) "శ్రీకాంత్ చొక్కా మల్లె పువ్వులా తెల్లగా ఉంది" 2 మా॥

(ఈ వాక్యంలోని అలంకారం గుర్తించి లక్షణాలు వ్రాయుము).

13) మన దేశంలో గంగానది, యమునా వాహిని, కృష్ణా తరంగిణి గోదావరి స్రవంతులు ముఖ్య నదులు.

(ఈ వాక్యంలోని పర్యాయ పదాలు గుర్తించండి). 2 మా॥

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల - మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్ –I [(ప్రథమ భాష)]

### పార్ట్ - ఎ మరియు బి.

**సమయం : 2.30 గం.** **మొత్తం మార్కులు : 50**

**సూచనలు :**

1) పార్ట్ – ఎ కి సంబంధించిన ప్రశ్నలకు ఏర్పాటు చేసిన సమాధాన పత్రము నందు సమాధానము వ్రాయండి.

2) పార్ట్ – బి కి సంబంధించిన ప్రశ్నలకు ప్రశ్నా పత్రములోనే దానికి కేటాయించిన స్థలంలో సమాధానములను వ్రాసి దానిని పార్ట్ – ఎ సమాధాన పత్రములో జతపరచండి.

### పార్ట్ – ఎ

**I. అవగాహన – ప్రతిస్పందన**

**1) ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి.**

అ. సిరి లేకైన విభూషితుండెయయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనేగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబుల న్విజయము న్జిత్తంబునన్సన్మనో
హర సౌజన్యము గల్గిన న్సురభిమల్లా ! నీతి వాచస్పతీ !

ఆ. మా సర్దారుడు తొదరన్ బడియసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గనినొచ్చుకోకు, నినుఁజేర్తున్ నీగృహంబిప్పుడే
నా సైన్యంబును దోడుగాఁబనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిళ్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ.

**2) క్రింది పద్యాలలో ఒక దానిని పూరించి భావాన్ని రాయండి**

ఇ. వడిగొని తేకులుప్పతిల . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . నిండు వెన్నెలన్

ఈ. ఆ కంఠంబుగ నిప్పు. . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్

**2) ఈ క్రింది పేరా చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 5 మా॥**

పనిచేస్తూ ఉంటే అనుభవం కలుగుతూ ఉంటుంది. అనుభవాన్ని మళ్ళీ ఆచరణలో పెడితే, పని మరింత చక్కగా సాగుతుంది. అప్పుడు అనుభవానికి మరింత పదును, కాంతి లభిస్తుంది. వాస్తవ జ్ఞాన సముపార్ధన పద్ధతి ఇది, వాస్తవ జ్ఞానమే సరియైన జ్ఞానం. వాస్తవ జ్ఞానం ఎడతెగని పని ద్వారా పరిశీలన ద్వారా లభిస్తుంది.వాస్తవ జ్ఞానం దేశకాల ప్రాంతానుగుణమై ఉంటుంది. దేశ కాల ప్రాంతాను గుణంగా మారుతుంది. మన వస్త్రధారణ వివాహాలు, పరిపాలన విధానాలు ఈ విధంగా విభిన్న విషయాల్ని తీసుకొని మనం పరిశీలించినా ఈ సత్యం కనిపిస్తుంది. మంచి చెడ్డలు, ఆచార వ్యవహారాలు, విధి విధానాలు అన్నీ దేశకాల ప్రాంతానుగుణంగా ఎలా మారిపోతున్నాయో స్పష్టమవుతుంది. మార్పుకు అతీతమైంది ఏదీ ఈలోకంలో లేదు.

**ప్రశ్నలు :**

**1)** వాస్తవ జ్ఞానం దేని వలన వస్తుంది?

**2)** పని తీరు మెరుగు పడాలంటే దేన్ని ఆచరణలో పెట్టాలి?

**3)** దేశకాల ప్రాంతానుగుణంగా ఏవి మారిపోతున్నాయి?

**4)** ఈ లోకంలో దేనికి అతీతమైంది లేదు?

**5)** సరియైన జ్ఞానం ఏది ?

## II. స్వీయ రచన

**1) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి $4 \times 2 = 8$ మా॥**

**అ)** విశ్వనాథ సత్యనారాయణ కవిని గురించి రాయండి?

**ఆ)** పీఠిక' ప్రక్రియ గురించి రాయండి.

**ఇ)** 'గోరంత దీపం' కథానిక ద్వారా నీవు గ్రహించిన ఐదు విషయాలు వివరించండి.

**ఈ)** బసవేశ్వరుని పెండ్లి సందర్భముగా కవి పేర్కొన్న ఆటపాటలు ఏవి?

**2) ఈ క్రింది వానిలో ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం వ్రాయండి.**

**అ)** 'మాతృభాష'ను ఆధారంగా శివాజీ వ్యక్తిత్వమును గురించి తెలపండి ?

(లేదా)

'మాణిక్య వీణ' పాఠ్యభాగ సారాంశమును మీ సొంత మాటల్లో రాయండి ?

**ఆ)** బూర్గుల వారి వ్యక్తిత్వాన్ని గురించి సొంత మాటల్లో రాయండి ?

(లేదా)

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.

## పార్టు - బి

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)** **10 × 1 = 10 మా॥**

**I. ఈ క్రింది వాటికి సరియైన జవాబులు గుర్తించండి.**

**1) రుగ్మత ఉన్న ఈ సమాజానికి మానవీయ విలువలు చికిత్స** [ ]
**(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)**
అ) సహాయము ఆ) దైవత్వము
ఇ) అంగీకారము ఈ) రోగము

**2) తెలుగు భాషలందు తెలుగు బాగు యని రాయలు గొప్పగా పలికినాడు** [ ]
**(గీత గీసిన పదానికి నానార్థం పదం గుర్తించండి)**
అ) యాస ఆ) బాస
ఇ) లెస్స ఈ) ఆస

**3) దేహమును ధరించిన వాడు.** [ ]
**(వ్యుత్పత్త్యర్థ పదం గుర్తించండి)**
అ) భగవంతుడు ఆ) దేహుడు
ఇ) గాక్షసుడు ఈ) దేవుడు

**4) అవ్యయీ భావ సమాసమునకు ఉదాహరణ** [ ]
అ) ప్రతి దినము ఆ) మంచి దినము
ఇ) రేపటి దినము ఈ) నిన్నటి దినము

**5) సరభసోత్సాహము – ఎలా విడదీయాలి.** [ ]
అ) సరభస + ఉత్సాహము ఆ) సుభసో + త్సాహము
ఇ) సురభ + సోత్సాహము ఈ) సుర + భసోత్సాహము

**6) నా కట్టెదుట ప్రమాదము జరిగినది**
**(సంధినామము గుర్తించుము)** [ ]
అ) ద్విరుక్తటకార సంధి ఆ) టుగాగమ సంధి
ఇ) ఉకార సంధి ఈ) ఆమ్రేడిత సంధి

**7) మా గృహము పాఠశాలకు దగ్గరలో ఉన్నది.** [ ]
**(గీత గీసిన పదానికి వికృతి పదము గుర్తించండి)**
అ) గెము ఆ) గోము
ఇ) గమ్యం ఈ) గీము

**8) జీవనము యొక్క ఘోష, సమాస పదము గుర్తించండి.** [ ]
అ) జీనము ఘోష ఆ) జీవనం ఘోష
ఇ) వనఘోషం ఈ) జీవన ఘోష

9) హరి భజయించు హస్తములే హస్తములు [ ]

(ఈ వాక్యంలో ఏ అలంకారం ఉంది)

అ) యమకము

ఆ) లాటానుప్రాస

ఇ) అర్థాంతరన్యాసం

ఈ) ఉపమాలంకారం

10) స, భ, ర, న, మ, యవ అనుగుణాలు ఏ పద్య పాదానివి. [ ]

అ) ఉత్పలమాల

ఆ) చంపకమాల

ఇ) శార్దూలం

ఈ) మత్తేభం

11) "ఆ బాల గోపాలనికి కౌముది చాలా ఇష్టము. ఆ చంద్రికలలో అమ్మ గోరు ముద్దలు తినిపిస్తుంది. అమృత కిరణాలను, జ్యోత్స్నను రమణీయంగా కవులు వర్ణించారు.

(ఈ వాక్యాలలో పర్యాయ పదాలను గీత గీసి గుర్తించండి). 2 మా॥

12) "మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యనరమ్ము విశ్వనా" 2 మా॥

(ఈ పాదానికి గురు, లఘువులు గుర్తించి ఏ పద్యపాదమో పేర్కొనుము)

13) "నీకరుణా కటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము

(ఈ పద్య పాదములోని అలంకారాన్ని గుర్తించి సమన్వయం చేయండి) 2 మా॥

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల - మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్ – II [ప్రథమ భాష]

### పార్ట్ - ఎ మరియు బి.

**సమయం : 2.30 గం.** **మొత్తం మార్కులు : 50**

**సూచనలు :**

1) పార్ట్ – ఎ కి సంబంధించిన ప్రశ్నలకు ఏర్పాటు చేసిన సమాధాన పత్రము నందు సమాధానము వ్రాయండి.

2) పార్ట్ – బి కి సంబంధించిన ప్రశ్నలకు ప్రశ్న పత్రములోనే దానికి కేటాయించిన స్థలంలో సమాధానములను వ్రాసి దానిని పార్ట్ – ఎ సమాధాన పత్రములో జతపరచండి.

### పార్ట్ – ఎ

**I. అవగాహన – ప్రతిస్పందన**

**1) ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి**

అ) శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనకు తాను అలంకరించుకుంది.

ఆ) విశ్వామిత్రుని వెంట ధనుర్ధారి అయి రాముడు నడుస్తున్నాడు.

ఇ) మారీచుడు బంగారు లేడిగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతలో తిరుగుతున్నాడు.

ఈ) ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

ఉ) కైకేయి స్వయంగా తెచ్చి ఇచ్చిన నార చీరలను సీతారామ లక్ష్మణులు ధరించారు.

**2) క్రింది పద్యం చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

ఇ. మిరప గింజ చూడ మీదనల్లగ నుందు
గరికి చూడ లోనఁ జురుకు యనున్
సజ్జనుడగువాని సారమిట్లుండురా.
విశ్వదాభిరామ వినుర వేమ !

**ప్రశ్నలు :**

1) మిరప గింజ ఎలా ఉంటుంది ?

2) మిరప గింజ కొరికితే ఎలా ఉంటుంది ?

3) మిరప గింజ లాంటి వారు ఎవరు ?

4) ఈ పద్యంలో అలంకారం ఏది ?

5) ఈ పద్యం ఏ శతకం లోనిది ?

**2) క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబు గుర్తించండి.** **5 మా॥**

పరభాషల ద్వారా కాక మాతృభాష ద్వారా విద్యాబోధన చేయడమే సహజమైన పద్ధతి అని వాదించి వంగ భాషలో బాలురకు ఉపయుక్తములగు వాచకములను శాస్త్ర గ్రంధములను రచించిన విద్యావేత్త ఈశ్వర చంద్రుడు.

అతని వలె ఒక వైపు సంఘ సంస్కరణ చేయుచూ మరొక వైపు భాషా సేవ చేసిన మహనీయుడు మన వీరేశలింగం పంతులు గారు. పంతులు గారికి దక్షిణ దేశ విద్యా సాగరుడు అని బిరుదు కలదు. విద్యాసాగరుడు పంతులుగారు పరస్పర ఉత్తరములు వ్రాసుకొనే వారు. ఈశ్వర చంద్రుని వలన వంగదేశము పంతులు గారి వలన తెలుగుదేశము వాసిగాంచినవి. పంతులు గారు రచించిన రాజశేఖర చరిత్ర మొదటి నవలగా ప్రసిద్ధి గాంచినది.

**1) విద్యా బోధన చేయుటకు సహజమైన పద్ధతి ఏది?** [ ]

అ) మాతృభాష ఆ) పరభాష

ఇ) ఆర్యభాష ఈ) ద్రావిడ భాష

**2) ఈశ్వర చంద్రుడు ఏ భాషలో వాచకములను రాశాడు?** [ ]

అ) హింది ఆ) తెలుగు

ఇ) వంగభాష ఈ) తమిళం

**3) పంతులు గారి బిరుదు ఏమిటి?** [ ]

అ) ఉత్తర దేశ విద్యా సాగరుడు ఆ) ఆంధ్రదేశ విద్యాసాగరుడు

ఇ) దక్షిణ దేశ విద్యా సాగరుడు ఈ) ఈశాన్య విద్యా సాగరుడు

**4) ఈశ్వర చంద్రుని వలన ఏ దేశము వాసి గాంచెను?** [ ]

అ) తెలుగు దేశము ఆ) కన్నడ దేశము

ఇ) మలయాళ దేశము ఈ) కన్నడ దేశము

**5) కందుకూరి వీరేశలింగం పంతులు గారు రచించిన మొదటి నవల ఏది?** [ ]

అ) రాజశేఖర చరిత్ర ఆ) వేయి పడగలు

ఇ) మాలపల్లి ఈ) ఓ పువ్వు పూసింది

**1) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి** **2 × 2 = 4 మా॥**

అ) శబరి పాత్రను వర్ణించండి?

ఆ) మైనాకుడు తనపై విశ్రాంతి తీసుకోమన్నా ఒప్పుకొని హనుమంతుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు?

**2) ఈ క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానం రాయండి.**

అ) సీత "ఆదర్శనారి" వివరించండి?

(లేదా)

దశరథుని పుత్ర వాత్సల్యాన్ని తెల్పండి?

**ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానము రాయండి?** **2 × 5 = 10 మా॥**

అ) మీ వీధిలో పారిశుద్ధ్య పరిస్థితిని (అపరిశుభ్రతను) గూర్చి వివరించుచూ సంబంధిత అధికారికి లేఖ వ్రాయుము.

ఆ) మహిళల పట్ల చూపుతున్న వివక్షతను వారి మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ మహిళలందరూ ధైర్యంతో మెలగాలని తెలియజేసేలా ఒక కరపత్రం తయారు చేయండి?

ఇ) పర్యావరణ కాలుష్యంతో నిండిపోతున్న నేటి భారతావనిలో స్వచ్ఛ - భారత్ ఆవశ్యకత గురించి ఒక వ్యాసం రాయండి?

**పార్ట్ - బి**

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)**

**I. ఈ క్రింది వాక్యాలను వ్యవహార భాషలో రాయండి.** **2**

**1)** బీదల కన్న వస్త్రములు పేర్మినొంగుము?

**2)** సంసార విష వృక్షమునకు రెండు ఫలములమృత తుల్యములు

**ఈ క్రింది కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చండి** **1**

**3)** రామకృష్ణారావు ఆమోద ముద్ర వేశారు

**ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంగా మార్చి రాయండి.**

**4)** "నాకివ్వాల్సింది ఏమి లేదు" అని నాతో అతడన్నాడు. **2**

**ఈ క్రింది జాతీయాలను వివరించండి.**

**5)** కనువిప్పు

**6)** మంత్రాలకు చింతకాయలు రాలడం

**ఈ క్రింది పదాలను సందర్భాన్ననుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్య ప్రయోగం చేయండి** **3**

**7)** స్వస్తి వాచకము

**8)** గీటు రాయి

**9)** వన్నె చిన్నెలు

**ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించుము.** **5**

**10)** నేను వ్యాపారం చేయడం వలన ధనికుడినయ్యాను. [ ]

**దీనికి వ్యతిరేక వాక్యం ఏది?**

**అ)** నేను వ్యాపారం చేయడం వలన పేదవాడయ్యాను.

**ఆ)** నేను వ్యాపారం చేయడం వలన సన్నగా అయ్యాను.

**ఇ)** నేను వ్యాపారం చేయడం వలన పొడవుగా అయ్యాను.

**ఈ)** నేను వ్యాపారం చేయడం వలన పొట్టిగా అయ్యాను.

**11)** **"మా అమ్మ ఎవరైనా పొరిగింటి వారు బియ్యం ఇస్తే కొంగులో పోసుకొని వస్తుంది.** [ ]

**ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం.**

**అ)** చేదర్థకం వాక్యం **ఆ)** అప్యర్థక వాక్యం

**ఇ)** విధ్యర్థక వాక్యం **ఈ)** శత్రర్థకం

**12) "ఆయన ఆంధ్రుడు, కృష్ణా తీరమున పుట్టిన వాడు" ఇది ఏరకమైన వాక్యం.** [ ]

అ) సామాన్య వాక్యం ఆ) సంయుక్త వాక్యం

ఇ) సంశ్లిష్ట వాక్యం ఈ) కర్మణి వాక్యం

**13) "అవి రెండూ ఎంత లేదన్నా పది నిమిషాలపాటు ఎగిరాయి". ఇది ఏరకమైన వాక్యం** [ ]

అ) అనుమత్యర్థకం ఆ) సంభావనార్థకం

ఇ) విధ్యర్థకం ఈ) సామర్థ్యారకం

**14) "ఆ బొమ్మ కలిగించిన అనుభూతి మరలా మనసులో మెదిలిదేమో?"** [ ]

**ఇది ఏరకమైన వాక్యం**

అ) సందేహార్థకం ఆ) ఆత్మార్థక

ఇ) సంభావనార్థక ఈ) విధ్యర్థక

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల - మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్ – II [ప్రథమ భాష]

### పార్ట్ - ఎ మరియు బి

**సమయం : 2.30 గం.** **మొత్తం మార్కులు : 50**

**సూచనలు :**

1) పార్ట్ – ఎ కి సంబంధించిన ప్రశ్నలకు ఏర్పాటు చేసిన సమాధాన పత్రము నందు సమాధానము వ్రాయండి.
2) పార్ట్ – బి కి సంబంధించిన ప్రశ్నలకు ప్రశ్న పత్రములోనే దానికి కేటాయించిన స్థలంలో సమాధానములను వ్రాసి దానిని పార్ట్ – ఎ సమాధాన పత్రములో జతపరచండి.

**I. ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి.** **5 మా॥**

1) సీత ఇచ్చిన చూడామణిని శ్రీరాముడికి సమర్పించాడు హనుమంతుడు.
2) హనుమంతుని తోకకు నిప్పంటించి లంకంతా కలియదిప్పాడు రావణుడు..
3) రామ కథాగానమే సరైన మార్గమని ఎంచుకున్నాడు. సీతాదేవికి రామకథ వినిపించి నమ్మించాడు.
4) అశోక వనములోనున్న సీతాదేవిని చూడగానే హనుమంతుడికి కన్నుల నిండా నీరుకారాయి.
5) హనుమంతుడు విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. హనుమంతుడు వెళ్ళడానికి అంగీకరించ లేదు.

**II. ఈ క్రింది పద్యం చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

ఆ కొన్న కూడెయమృతము
తా కొంకక నిచ్చువాడె ధాత ధరిత్రిన్
సోకోర్చు వాడె మనుజుడు
తేకువ గలవాడె వంశ తిలకుడు సుమతీ !

**ప్రశ్నలు :**

1) పై పద్యములో వంశ తిలకుడు ఎవడు ?
2) ఆకలి వేసినప్పుడు పెట్టిన అన్నము దేనితో సమానము ?
3) దాత ఎలాంటి వాడు ?
4) కష్ట నష్టములను ఓర్చుకొనేవాడు ఎవడు ?
5) ఈ పద్యంలోని మకుటము ఏది ?

**3) క్రింది పేరాను చదివి సరైన సమాధానాలు గుర్తించండి.** **5 మా॥**

రోగులకు రక్తం ప్రాణదాత. అనారోగ్యవంతునకు శరీరంలో రక్తం తగ్గిపోతుంది. ప్రమాదాలు జరిగినప్పుడు ఆపరేషన్ల సమయంలో రోగి చాలా రక్తాన్ని కోల్పోతాడు. ఆ సమయంలో శరీరంలోకి పంపేందుకు రక్తం చాలా అవసరం. ఎవరో ఒకరు రక్తాన్ని దానం చేస్తేనే రోగి మరల బ్రతుకుతాడు. అంటే రక్త దానం గొప్పది. ఒక జీవికి ప్రాణం పోస్తుంది. ప్రతి మనిషి జీవితంలో ఒక సారైనా రక్త దానం చేయడం అవసరం. అని పెద్దలు చెబుతారు. రెడ్ క్రాస్ సంస్థ కొన్ని స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి ఉంచి అవసరమైన రోగులకు ఉపయోగిస్తున్నాయి. కావున ప్రతి వారు రక్త దానము చేయడానికి ముందుకు రావాలి.

**ప్రశ్నలు :**

1) రక్తాన్ని సేకరించే సంస్థలు ఏవి?

2) రోగులకు ప్రాణదాత ఏది?

3) పై పేరా దేని గురించి తెలుపుతుంది?

4) దేనికి మనం ముందుకు రావాలి?

5) రక్తాన్ని ఎప్పుడు కోల్పోతారు?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత :**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి** **2 × 2 = 4 మా॥**

4) విశ్వామిత్రుని పాత్ర స్వభావాన్ని వివరించండి?

5) సౌందర్యవతియైన సీతకు తగిన భర్తవు నీవు అని పలికిన శూర్పణఖ మాటలను బట్టి నీవేమి గ్రహించావు?

6) శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతంగా వనవాసానికి ఎందుకు వెళ్ళవలసి వచ్చింది.

(లేదా)

రావణుని చంపిన పిదప శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెల్పండి.

**ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానము రాయండి?** **2 × 5 = 10 మా॥**

7) పక్షి జాతులు అంతరించి పోతున్న నేటి కాలములో వాటిని కాపాడవలసిన ఆవశ్యకతను గురించి ఒక వ్యాసం రాయండి?

8) మీరు చూసిన పల్లెటూరులోని మనుష్యుల సంబంధాలు పల్లెలోని ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ నీ మిత్రునికొక లేఖ రాయండి?

9) జన్మ భూమి – మా ఊరు కార్యక్రమంలో ప్రజలకు ఉపయోగపడే అంశాలను వివరిస్తూ కర పత్రము తయారు చేయండి?

**పార్ట్ - బి**

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)**

**I. ఈ క్రింది వాక్యాలను ఆధునిక భాషా పరివర్తనం చేయండి.** **2**

**1)** ధనమును బాసిన క్షణముననే లాతివాడగును.

**2)** అనృత మాడుట కంటె మౌనము మేలు.

**అ) ఈ క్రింది కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చండి** **1**

**3)** ఆయన కన్ను మూసిన విషయం పత్రికలో వ్రాశారు.

**ఇ) ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంగా మార్చి రాయండి.**

**4)** "నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను" అని నరేంద్ర అన్నాడు. **2**

**ఈ) ఈ క్రింది జాతీయాలను వివరించండి.**

**5)** కారాలు మిరియాలు నూరడం

**6)** తునాతునకలు

**ఉ) ఈ క్రింది పదాలను సందర్భాన్ననుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్య ప్రయోగం చేయండి** **3**

**7)** శ్రద్ధాసక్తులు

**8)** సమయ సందర్భములు

**9)** శ్రీరామరక్ష

**ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించుము.** **5 మా**

**10)** ఉద్యాన వనములో పూలు బాగా పూశాయి. __________ [ ]

**దీనికి వ్యతిరేక వాక్యం ఏది ?**

**అ)** ఉద్యానవనంలో పూలు బాగా పూస్తున్నాయి.

**ఆ)** ఉద్యానవనంలో పూలు బాగా పూయబోతున్నాయి.

**ఇ)** ఉద్యానవనంలో పూలు బాగా పూస్తున్నాయి.

**ఈ)** ఉద్యానవనములో పూలు బాగా వికసిస్తున్నాయి.

**11) వర్షాలు లేక పంటలు పండలేదు - ఇది ఏరకమైన వాక్యము** [ ]

**అ)** చేదర్థకం వాక్యం **ఆ)** అప్యర్థక వాక్యం

**ఇ)** విధ్యర్థక వాక్యం **ఈ)** శత్రర్థకం

**12) విదార్థి పరీక్షలకు చదువుతున్నాడో? లేదో?** [ ]

**అ)** సందేహార్థక వాక్యం **ఆ)** ఆశీరర్థకము

**ఇ)** ప్రశ్నార్థక వాక్యం **ఈ)** విధ్యర్థక వాక్యము

**13) అల్లరి చేయకండి - అన్నారు ఉపాధ్యాయుడు.** [ ]

**అ)** ప్రార్థనాద్యర్థక వాక్యము **ఆ)** అనుమత్యర్థక వాక్యము

**ఇ)** సామర్థ్యార్థక **ఈ)** నిషేధార్థక వాక్యము

**14) వైద్యుడు ప్రథమ చికిత్స చేసి మందులు ఇచ్చాదు.** [ ]

**ఇది ఏరకమైన వాక్యము**

**అ)** సామాన్య వాక్యము **ఆ)** సంశ్లిష్ట వాక్యము

**ఇ)** సంయుక్త వాక్యము **ఈ)** కర్తరి వాక్యము

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల - మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్ – II [ప్రథమ భాష]

## పార్ట్ - ఎ మరియు బి.

సమయం : 2.30 గం. మొత్తం మార్కులు : 50

**సూచనలు :**

1) పార్ట్ – ఎ కి సంబంధించిన ప్రశ్నలకు ఏర్పాటు చేసిన సమాధాన పత్రము నందు సమాధానము వ్రాయండి.

2) పార్ట్ – బి కి సంబంధించిన ప్రశ్నలకు ప్రశ్న పత్రములోనే దానికి కేటాయించిన స్థలంలో సమాధానములను వ్రాసి దానిని పార్ట్ – ఎ సమాధాన పత్రములో జతపరచండి.

### పార్ట్ - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1) ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి** **5 × 1 = 5 మా.**

అ) మారీచుడు బంగారు లేడిగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతములో తిరుగుతున్నాడు.

ఆ) రావణుడు సీతను అపహరించిన విషయాన్ని శ్రీరామునికి జటాయువు చెప్పింది.

ఇ) "నన్ను అపహరించి నీ చావును నీవే కొని తెచ్చుకోకు" అని సీత రావణుని హెచ్చరించింది.

ఈ) మునీశ్వరుల ఆశీస్సులు తీసుకొని, సీతా, రామ, లక్ష్మణులు దండకారణ్యములోనికి ప్రవేశించారు.

ఉ) "శూర్పణఖ" అనే రాక్షసి శ్రీరాముడి సౌందర్యానికి ముగ్ధురాలైంది.

**2) క్రింది పద్యం చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **5 × 1 = 5 మా.**

ఇ. మాటకుఁ బ్రాణము సత్యము
కోటకుఁ బ్రాణంబు సుభట । కోటి ధరిత్రిన్
బోటికిఁ బ్రాణము మానము
చీటికిఁ బ్రాణంబు వ్రాలు। సిద్ధము సుమతీ!

**ప్రశ్నలు :**

1) ఈ పద్య శతక కర్త ఎవరు ?

2) ఈ పద్యమునకు శీర్షిక వ్రాయుము ?

3) పత్రమునకు ప్రాణమైనది ఏది ?

4) బోటి అనగా అర్థము ఏది ?

5) మాటకు ప్రాణము ఏది ?

**2) క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబు గుర్తించండి.** **5 మా॥**

విజయనగర ప్రభువులు సాహిత్యంతోపాటు సంగీతాన్ని గూడా పోషించిరి. విద్యారణ్యుని సంగీత సారం, ప్రౌఢ దేవరాయల నాటక సుధానిధి సంగీత శాస్త్రానికి మూల స్తంభాలు. సంగీత సారంలో 1267 రాగాలు చెప్పబడినవి.

అన్నమయ్య, క్షేత్రయ్య వంటి సంగీత సంకీర్తనాచార్యులు ఈ యుగం వారే. కూచిపూడి గానం, యక్షగానాలు, ఈ కాలంలో అభివృద్ధి చెందినవి. 'కూచిపూడి' కళ వీరనర్సింహ రాయలకాలంలో వర్ధిల్లింది. సాలువ నరసింహుని కాలంలో చెన్నశౌరి అనునతడు యక్షగానం వ్రాశాడు. బంగారు లక్ష్మీనారాయణ యను పండితుడు కటకం నుండి కృష్ణరాయల

ఆస్థానానికి వచ్చి సంగీత సూర్యోదయమను గ్రంథం వ్రాసినాడు. రాయల కాలంలో వీణ కూడా వాడుకలోనికి వచ్చింది. సప్త స్వరాలు పలికే స్థంభం విఠలస్వామి ఆలయంలో గలదు. సప్త మృదంగం, కిన్నెర, వీణ, నాటి వాయిద్యాలు, అళియ రామరాయల ఆస్థాన కవి రామయామాత్యుడు రచించిన స్వరమేళ కళానిధి కర్ణాటక సంగీతానికి వేదంగా ప్రసిద్ధి చెందినది.

**ప్రశ్నలు :**

1) "స్వరమేళ కళానిధి" ని రచించినది ఎవరు?

2) "కూచిపూడి కళ" ఎవరి కాలంలో బాగా వర్ధిల్లింది?

3) 1267 రాగాలను చెప్పింది ఎవరు?

4) "సప్త స్వరాలు" పలికే స్తంభం గల ఆలయం ఏది?

5) "సంగీత సూర్యోదయం" గ్రంధకర్త ఎవరు?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

**1) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి** **2 × 2 = 4 మా॥**

అ) కైకేయి పాత్ర స్వభావాన్ని వివరించండి.

ఆ) "ఇచ్చిన మాటను తప్పటం మీ ఇంటా వంటా లేదు; నీవందుకు సిద్ధపడితే రిక్త హస్తాలతో తిరిగి వెళతాను". అని విశ్వామిత్రుడు అన్న మాటలను బట్టి నీవు ఏమి గ్రహించావు?

**2) ఈ క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానం రాయండి.**

అ) భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నీవెలా చెప్పగలవు?

(లేదా)

శ్రీరాముడు పుట్టి పెరిగిన విధానాన్ని రాయండి.

**ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానము రాయండి?** **2 × 5 = 10 మా॥**

అ) పొదుపు – దాని ఆవశ్యకత గురించి నీ మిత్రునికి లేఖ రాయండి.

ఆ) వివాహ వేడుకల్లో వచ్చిన మార్పులను గురించి ఇద్దరు మిత్రుల సంభాషణ ద్వారా తెలపండి.

ఇ) భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, వివక్ష . . . వంటి పదాలతో ఒక చక్కని భావాన్ని ప్రకటించే కవిత రాయండి.

## పార్ట్-బి

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)**

**I. ఈ క్రింది వాక్యాలను ఆధునిక భాషా పరివర్తనం చేయండి.** **2**

**1)** ధనము గలవాఁడే బలవంతుడు.

**2)** ఆశ దిగనాడిన వాఁడే సత్పురుషుఁడు

**ఈ క్రింది కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చండి** **1**

**3)** రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందు పరచాను.

**ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంగా మార్చి రాయండి.**

**4)** "తెలుగు తనాన్ని గురించి చెబుతూ ఆగిపోయాను". అని వృద్ధుడు కుర్రవానితో అన్నాడు. **2**

**ఈ క్రింది జాతీయాలను వివరించండి.**

**5)** పురిటిలోనే సంధి కొట్టడం.

**6)** కనువిప్పు

**ఈ క్రింది పదాలను సందర్భాన్ననుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్య ప్రయోగం చేయండి** **3**

**7)** వన్నె చిన్నెలు

**8)** కుందాడుట

**9)** గజ్జెకట్టడం

**ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించుము.** **5**

**10)** సింహం గుహల్లో నిద్రిస్తుంది. [ ]

**దీనికి వ్యతిరేక వాక్యం ఏది?**

**అ)** సింహం గుహల్లో నిద్రపోతుంది.

**ఆ)** సింహం గుహల్లో నిద్రించుట లేదు.

**ఇ)** సింహం గుహల్లో నిద్రించుటకు వెళ్తుంది.

**ఈ)** సింహానికి గుహలో నిద్రలేదు.

**11) మంత్రి వేదికపైకి వెళ్తూ జనాన్ని అభినందించాడు.** [ ]

**ఇది ఏ రకమైన సంశిష్ట వాక్యం.**

**అ)** చేదర్ధకం **ఆ)** శత్రర్ధకం

**ఇ)** విధ్యర్ధక **ఈ)** అభినందనం

**12) నేను తప్పక వస్తాను. ........ ఇది ఏ వాక్యం** [ ]

**అ)** నిశ్చయార్ధక వాక్యము **ఆ)** ప్రేరణార్ధక వాక్యము

**ఇ)** విధ్యర్ధక వాక్యము **ఈ)** అనుమత్యర్ధక వాక్యము

**13) ఇవాళ మా స్కూల్ బస్సు వస్తుందో రాదో? .......... ఇది ఏరకమైన వాక్యము** [ ]

**అ)** శత్రర్ధక వాక్యము **ఆ)** అప్యర్ధక వాక్యము

**ఇ)** సందేహార్ధక వాక్యము **ఈ)** సంభావనార్ధక వాక్యము

**14) సీత సంగీతం, నృత్యము నేర్చుకుంటున్నది.** [ ]

**ఇది ఏరకమైన వాక్యం**

**అ)** సంశ్లిష్ట వాక్యము **ఆ)** కర్తరి వాక్యము

**ఇ)** సామాన్య వాక్యము **ఈ)** సంయుక్త వాక్యము